# కేరళ రాజకీయాలకు చేరువవుతున్న శశిథరూర్



-సొంతంగా ప్రాంతీయ పార్టీ పెట్టే యోచనలో ఎంపి

-తాజా వ్యాఖ్యల వెనక ఇదే పరమార్థం అంటూ ప్రచారం

తిరువనంతపురం, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి26: కేరళ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేందుకు కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ రాజకీయంగా పావులు కదుపుతున్నారా అన్న చర్చ మొదలయ్యింది. ఇక్కడ సొంతంగా ఇమేజ్ ఉన్న నేతగా శశిథరూర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని అనుకుంటున్నారు. అదే నిజమైతే ఓ ప్రాంతీయ పార్టీతో థరూర్ ముందుకు రావచ్చని ప్రచారం సాగుతోంది. ఇందుకు బిజెపి తెరవేనక మంత్రాంగం నడపనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది కేరళ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. పార్టీకి సాంప్రదాయకంగా లభించే ఓట్లు మాత్రమే కాకుండా, కాంగ్రెస్ వ్యతిరేక ఓటర్లను సైతం ఆకర్షించగల సత్తా శశిథరూర్‌కు ఉంది. కేరళలో సొంతంగా ఇమేజ్ గల ఏకైక కాంగ్రెస్ నేత ఆయనే అని చెప్పవచ్చు. నాలుగు దశాబ్దాల కేరళ చరిత్రలో తొలిసారి అధికార పార్టీ గెలుపొందిన ఘనతతో పదేళ్ళపాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న సిపిఎం నేత పి విజయన్‌కు వచ్చే ఏడాది ఎన్నికలు ప్రతికూలంగా ఉండే అవకాశం ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు. 2వ పేజీలో...

# వేములవాడలో అభివృద్ధి పనులు కొనసాగించాలి

-ప్రభుత్వాలు మారినా పనులు ఆగొద్దు

-ఎమ్మెల్సీ కవిత



వేములవాడ, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి26 : అభివృద్ధి పనుల విషయాల్లో రాజకీయాలు చేయొద్దని, ప్రభుత్వాలు మారినా అభివృద్ధి పనులు ఆపొద్దని ఎమ్మెల్సీ కవిత సూచించారు. ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 2వ పేజీలో...

# రాజ్యసభ బరిలో కేజ్రీవాల్



పంజాబ్ నుంచి నామినేట్ అయ్యే ఛాన్స్

జోరుగా మీడియా కథనాలు...కొట్టి పారేసిన ఆప్

న్యూఢిల్లీ, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి26: ఢిల్లీలో అధికారం కోల్పోవడంతో ఆప్ అధినేత కేజ్రీవాల్ రాజకీయంగా బలంగా మారేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకు పార్లమెంట్‌ను వేదిక చేసుకునే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం సాగుతోంది. ఢిల్లీలో ఇప్పటికిప్పుడు చేసేదేమీ లేదు. పంజాబ్ సిఎం అవుతారంటూ ఇటీవల కొన్ని కథనాలు వచ్చాయి. అయితే అలాంటి సాహసం చేసి పార్టీ పరువును తీసుకునే ప్రయత్నం చేయకపోవచ్చు. మోధీని ఢీకొనాలంటే పార్లమెంటులో ఉండాలన్న యోచనలో ఉండివుండవచ్చు. 2వ పేజీలో...

-దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం

-ఉజ్జయినిలో సిఎం మోహన్ యాదవ్ దంపతుల పూజలు

-గోరఖ్‌పూర్‌లో యోగి ఆదిత్యానాథ్ ప్రత్యేక పూజలు



# జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

2వ పేజీలో...

ఖమ్మం, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: రాష్ట్ర ప్రజలు సభిక్షంగా ఉండాలని, ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడున్నా క్షేమంగా ఉండాలని ఆ శివపార్వతులను వేడుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భార్య నందినితో కలిసి నేటి ఉదయం స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని పురాతన శివాలయంలో, మధిర నియోజకవర్గ కేంద్రంలోని శివాలయంలో పూజలు నిర్వహించారు.



# మహా శివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# కుంభమేళాలో హరహరమహాదేవ్



2వ పేజీలో...

## భారీగా తరలివచ్చిన భక్తజనం

## చివరిరోజు..శివరాత్రి కావడంతో పుణ్యస్నానాలు

ప్రయాగ్‌రాజ్, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవంగా మొదలైన మహాకుంభమేళాకు చివరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు పుణ్యస్నానాలకు పోటెత్తారు. పుణ్యతిథి కావడంతో భారీగా భక్తుల తరలివచ్చారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక వేడుక ఇక ముగియనుంది. ఈక్రమంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు తరలివచ్చారు. 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీ సంగమం ఘాట్లు మార్మోగాయి. ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు రాష్ట్రప్రభుత్వం పేర్కొంది.



# మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వండి

-హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు అనుమతి ఇవ్వండి

-ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి

-రీజనల్ రింగ్ రైల్.. డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి

-సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి

-ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

3వ పేజీలో...

న్యూఢిల్లీ, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి26 : హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతిం చాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్టానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే వారి కోసం సర్వే

### ఉపాధి అవకాశాలు పెంచేలా వివరాల సేకరణ

అమరావతి, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి26 : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ప్రతి రంగంలోనూ కొత్తఆలోచలనతో ముందుకెళ్తోంది. 'స్వర్ణాంధ్ర విజన్- 2047, బ్రాండ్ ఏపీ' లక్ష్యంగా దూసుకెళ్తోంది. పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది.




2వ పేజీలో...

## దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

-సుప్రీంలో కేసుపై స్పందించిన కేంద్రం

-అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్న కేంద్రం

-కేవలం ఆరేళ్ల నిషేధం సరిపోతందని నివేదిక 3వ పేజీలో...



న్యూఢిల్లీ, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి26 : వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్బంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది.



## శ్రీకాళహస్తిలో భక్తుల జనాహోరం

-శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్తులు 3వ పేజీలో...

-స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం

-హాజరైన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

తిరుపతి, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి26 : శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. క్యూలైన్లలో భారీగా భక్తులు బార్లు తీరారు..బుధవారం తెల్లవారుజాము ఒంటిగంట నుంచే ఆలయ అధికారులు భక్తులకు దర్శనాన్ని కల్పిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలను అధికారులు రద్దు చేశారు.

## అది ఈ సీఎం వల్లే కాదు..

## ఢిల్లీ పార్టీ ముత్తాతలకూ సాధ్యం కాదు..

-రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీకి వెళ్లినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదు



2వ పేజీలో...

హైదరాబాద్, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి26: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీ టూర్‌కు వెళ్లిన తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 8 మంది కార్మికులు చిక్కుకుంటే.. ఎన్నికల ప్రచారంలో మునిగి తేలావని మండిపడ్డారు.







న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వారణాసి, ఉజ్జయిని, సోమ్‌నాథ్ వంటి ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరక్‌పూర్‌లో సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేశారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దంపతులు ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజులు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో ఇవాళ తెల్లవారుజామున భస్మహారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్‌లోని ధాకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గుజరాత్ లోని సోమ్‌నాథ్ ఆలయంలో వేకువజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. రామేశ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సముద్రస్నానాలు ఆచరించి శివుడి దర్శనం చేసుకు న్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న శివాలయాల్లో వేకువ జామునుంచే భక్తుల రద్దీ పెరిగింది. శ్రీకాళహస్తిలోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో ఆలయ దర్శనం కోసం వస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెల్లవారుజామున హనుమకొండ లోని వెయ్యి స్తంభాల గుడిలో పూజలు నిర్వహించారు. గ్వాలియర్‌లో ఉన్న అచలేశ్వర్ ఆలయంలో కూడా భక్తులు పెద్దగా ఎత్తున దర్శనాలు చేసుకున్నారు. ఏపీలోని శ్రీశైలంలో కూడా భారీగా పూజలు నిర్వహించారు.

ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ.250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని, చేనేత కార్మికుల కోసం నాడు మంత్రిగా కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని, తద్వారా సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, అన్ని నియోజకవర్గాలను ప్రభుత్వం సమానంగా చూడాలని సూచన చేశారు. సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వేధింపులు ఎక్కువయ్యాయని, కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్‌ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఇంత భేదభావం అక్కరలేదని, తక్షణమే ఇట్లాంటి కక్షపూరిత వ్యవహారాలను విరమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

# రాజ్యసభ బరిలో కేజ్రీవాల్

మొదటిపేజీ తరువాయి...



ఈ క్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇక పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారన్న ప్రచారం ఒకటి చక్కర్లుకొడుతోంది. పార్టీలో తాజా పరిణామాలతో ఈ ప్రచారం జోరందుకుంది. ఆయనను త్వరలోనే రాజ్యసభకు పంపించేందుకు ఆప్ ముమ్మర సన్నాహాలు చేస్తున్నట్లు కథనాలు వెలువడు తున్నాయి. అయితే, వీటిని పార్టీ తోసిపుచ్చింది.ప్రస్తుతం రాజ్యసభలో ఉన్న ఆప్ ఎంపీ సంజీవ్ అరోధాను పార్టీ పంజాబ్ ఉప ఎన్నికల బరిలో నిలబెట్టింది. త్వరలో జరగబోయే లూథియానా వెస్ట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిగా సంజీవ్ పేరును ఖరారు చేస్తూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో కేజ్రీవాల్ పార్లమెంట్ ప్రవేశంపై వార్తలు గుప్పుమన్నాయి. సంజీవ్ అరోధా 2022లో పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2028లో ముగియనుంది. కాగా.. లూథియానా వెస్ట్ నుంచి ఎన్నికైన ఆప్ ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగి గత నెల మరణించడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో పార్టీ సంజీవ్‌ను బరిలోకి దించింది. ఉప ఎన్నికల్లో ఆయన గెలుపొందే అవకాశాలు ఎక్కువే ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆయన ఎమ్మెల్యేగా గెలిచి, ఆ పదవిలో కొనసాగాలనుకుంటే.. రాజ్యసభ సభ్యత్వాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పెద్దల సభలో ఖాళీ అయ్యే ఆ స్థానానికి కేజ్రీవాల్‌ను పంపించాలని ఆప్ భావిస్తున్నట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.అయితే, ఈ ప్రచారాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఖండించింది. అవన్నీ వదంతులేనని ఆప్ పంజాబ్ విభాగ అధికార ప్రతినిధి జగ్తర్ సింగ్ వెల్లడించారు. కేజ్రీవాల్‌ను రాజ్యసభకు పంపించే అంశంపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ఈ ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఇక, ఇటీవల జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన పార్టీ అధినేత కేజ్రీవాల్ కూడా ఓడిపోయారు. ఆయన పోటీ చేసిన న్యూదిల్లీ శాసనసభ నియోజకవర్గం నుంచి భాజపా నేత పర్వేశ్‌వర్మ విజయం సాధించారు. ప్రస్తుతం దిల్లీ అసెంబ్లీలో మాజీ సీఎం ఆతిశీ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఈక్రమంలో పార్లమెంటులో ఉండడమే శ్రేయస్కరమని కేజ్రీవాల్ భావిస్తున్నారు. లేకుంటే పార్టీని కాపాడుకోవడం కష్టం కావచ్చు.

# కుంభమేళాలో హరహరమహాదేవ్

మొదటిపేజీ తరువాయి...

ఈ కుంభమేళాలో నేడు చివరి అమృత్ స్నానం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అధికారులు భక్తులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు. ఇక, ఈ ఏర్పాట్లను గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూమ్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఇదిలాఉండగా.. కొన్నిరోజుల క్రితం మౌని అమావాస్య, వసంత పంచమి వంటి ముఖ్యమైన రోజుల్లో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవునా వాహనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈసారి భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా ఉండేందుకు కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్ గా అధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి దీన్ని అమలుచేశారు. స్థానికుల కోసం నిత్యావసర సరకులు తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతించారు. కుంభమేళా ముగిశాక భక్తులు క్షేమంగా తిరుగు పయనం అయ్యేలా ప్రయాగ్‌రాజ్ నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు బుధవారం 350 రైళ్లను రైల్వేశాఖ నడుపుతోంది. జనవరి 13న ప్రారంభమైన ఈ కుంభమేళా దాదాపు 45 రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 63.36 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా కుంభమేళా నిలిచింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం దగ్గర కోట్లాది మంది భక్తులంతా



పుణ్యస్నానాలు ఆచరించారు. ఇదిలా ఉంటే ఈ కుంభమేళాకు యూపీ ప్రభుత్వం ప్రగడ్బందీగా ఏర్పాట్లు చేసింది. తాత్కాలిక గుడారాలు, టాయిలెట్లు ఏర్పాటు చేసింది. అలాగే ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసింది. ఇక తప్పిపోయిన వారి సమాచారం తెలియజేసేందుకు 24 గంటలు సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వైద్య సౌకర్యాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇక ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ కుంభమేళా జరుగుతుంది. అయితే ఈసారి ఊహించని రీతిలో భక్తులు రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పెట్రోల్, ఆహార కొరత ఏర్పడింది. ఇక జనవరి 26న మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మందికి పైగా మరణించగా, 60 మందికి పైగా గాయపడ్డారు. ఇక న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో కూడా మరో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు అంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తిప్పికొట్టారు.

# కేరళ రాజకీయాలకు చేరువవుతున్న శశిథరూర్

మొదటిపేజీ తరువాయి...

ఇప్పటికే పినరయ్ పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. అటువంటి సమయంలో శశిథరూర్ పార్టీపై తిరుగుబాటు చేసి, బయటకు వస్తే అధికారంలోకి వస్తామని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్‌కు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది. తనకు వేరే ఆప్షన్లు ఉన్నాయని శశిథరూర్ చెప్పడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయని చెబుతున్నారు. ఆయనకు ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో, విద్యావంతులలో మంచి ఆదరణ లభించే అవకాశం ఉంది. వామపక్ష కూటమి సైతం ఆయనతో పొత్తుకు సిద్ధం కావచ్చు. ఏదిఏమైనా ఈ విషయంలో శశి థరూర్ ఆలోచనలు, ప్రాధాన్యతలు వెల్లడి కావాల్సి ఉంది. ఆయన తిరుగుబాటు జరిపితే కేరళలో కాంగ్రెస్ కూటమికి కోలుకోలేని దెబ్బతీసే అవకాశం ఉంది. మరో వంక తొలిసారి గత ఏడాది కేరళలో ఒక లోక్‌సభ స్థానం గెల్చుకున్న బిజెపి ప్రజాదరణ గల నాయకుడి కోసం అన్వేషిస్తున్నది. శశిథరూర్ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలోనే ప్రధాని మోడీకి సన్నిహితులైన కొందరు కలిసి, ఈ విషయమై చర్చలు జరిపారని తెలుస్తున్నది. మరో వంక హోం మంత్రి అమిత్ షా సైతం ఆయనతో సంప్రదింపులతో ఉన్నట్లు చెబుతున్నారు. అదే సమయంలో శశిథరూర్‌ను ఓ ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేయమని కూడా కొందరు ఒత్తిడి చేస్తున్నారు. ప్రస్తుతం 'ఇండియా' కూటమిలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ ను నెట్టివేసి ప్రయత్నంలో ఉన్నందున ఆయనను కలుపుకొని అవకాశం ఉంది. శశిథరూర్ ప్రభావం కేవలం కేరళకు మాత్రమే పరిమితం కాకపోవచ్చు. మొత్తం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని సవాల్ చేసే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఇకపోతే తాజా రాజకీయ దుమారంలో శశిథరూర్ స్పందించారు. తాజాగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ప్రశంసించడమే కాక.. కేంద్ర మంత్రి పియూష్ గోయెల్‌తో ఆయన సెల్ఫీ దిగి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరుతారనే వార్తలు వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై శశిథరూర్ స్పష్టత ఇచ్చారు. తాను కాంగ్రెస్ పార్టీని వీడే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. పార్టీకి తన అవసరం ఉన్నంత వరకూ అందులో కొనసాగుతానని, అవసరం లేని సమయంలో తనకు వేరే ప్రత్యామ్నాయాలు ఉన్నాయి, కానీ, వేరే పార్టీలో చేరే అవకాశం లేదని



ఆయన స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలో తనను కొంతమంది వ్యతిరేకిస్తున్నారని.. కానీ తనకు దేశం, కేరళ భవిష్యత్తు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తాను ఎప్పటికి కాంగ్రెస్‌కు విధేయుడినని అన్నారు. తాను ఐక్యరాజ్యసమితిలో దౌత్యవేత్తగా ఉన్నప్పుడు సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీలో పెద్ద పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: మహాశివరాత్రి సందర్భంగా పలు శైవక్షేత్రాలు శివ భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజాము నుంచే భక్తులతో శివాలయాలు కిటకిటలాడుతున్నాయి. ఇంద్రకీలాద్రిపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనకదుర్గమ్మవారి సమీపంలోని భవాని జల శివాలయంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే కృష్ణా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. యనమలకుదురు శివాలయంలో తెల్లవారుజాము నుంచి గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి సందర్భంగా యనమలకుదురు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. గ్రామంలోకి ద్విచక్ర వాహనాలు మినహా ఎటువంటి వాహనాలను పోలీసులు అనుమతించడం లేదు. ఇంద్రకీలాద్రిపై భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం, వన్ టౌన్ పాత శివాలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# అది ఈ సీఎం వల్లే కాదు.. ఢిల్లీ పార్టీ ముత్తాతలకూ సాధ్యం కాదు..

మొదటిపేజీ తరువాయి...

మూడు నెలలుగా జీతాల్లేక అల్లాడుతున్నామని కార్మికులు వాపోతుంటే ఎన్నికల ప్రచారం ముగించుకుని నిమ్మలంగా మళ్లీ హస్తిన బాటపట్టావని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు ఒక్కడుగు ముందుకు.. వందడుగులు వెనక్కి అన్నట్లుగా ఉందని కేటీఆర్ విమర్శించారు. అక్కడ ఆక్సిజన్ లేదు.. కన్వేయర్ బెల్టు తెగిపోయిందని తెలిపారు. 96 గంటలు దాటినా ఒక్కడుగూ ముందుకు పడటం లేదని తెలిపారు. కాళేశ్వరం పర్రెల మీద శ్రీశైలం అగ్నిప్రమాదం మీద కారు కూతలు కూసి, విషపు రాతలు రాసిన మేధావుల నోళ్లు ఎస్ఎల్‌బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్తిన యాత్రలు మాని.. ఆ కార్మికుల గోడు వినాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఆ సొరంగంలో చిక్కుకున్న కార్మికుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. అక్కడ చిక్కుకున్నవి సాధారణ ప్రాణాలు కాదు .. ఈ జాతి సంపద అని స్పష్టం చేశారు.



# వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే వారి కోసం సర్వే

మొదటిపేజీ తరువాయి...

ప్రతి ఒక్కరికీ ఏదో ఓ మంచి చేయాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి అడుగులు వేస్తున్నారు. ఎన్నికల హామీ మేరకు అర్హులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించేందుకు తాజాగా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఇంట్లో ఖాళీగా ఉండకుండా మహిళలకు పని కల్పించే లక్ష్యంతో వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సంబంధించి తాజాగా సర్వే చేపట్టింది. ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్నవారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు సేకరిస్తున్నారు. టెక్నికల్ స్కిల్స్, విద్యార్హతలు సహా ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించిన వివరాలనూ తెలుసుకుంటున్నారు. అలాగే వారికి వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలపై ఆసక్తి ఉందా, లేదా? అనే అంశాలనూ ఆరా తీస్తున్నారు. ఇప్పటికే వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉన్నవారి వివరాలు సైతం సేకరిస్తున్నారు. వారికి ఉన్న ఇబ్బందులు ఏంటి?, వర్క్ ఫ్రమ్ హోమ్‌లో వచ్చే సమస్యలు ఏంటి? అనే అంశాలనూ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు సైతం ఏపీ సర్కార్ సిద్ధం అవుతోంది. ఒకే ప్రాంతంలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న 20 నుంచి 25 మందికి కలిపి సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రైవేటు భవనాలు అందుబాటులో ఉన్నాయా, లేదా? అనే అంశాన్నీ పరిశీలిస్తోంది. కాగా, మార్చి 10 వరకూ సర్వే చేసి అనంతరం డేటాను ప్రభుత్వానికి పంపనున్నారు ఉద్యోగులు. సర్వే రిపోర్టు వచ్చిన తర్వాత రాష్ట్ర యువతకు మరిన్ని వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు సర్కార్ కృషి చేయనుంది. సర్వే అనంతరం ప్రముఖ కంపెనీలతో సమావేశమై వర్క్ ఫ్రమ్ హోమ్ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రచించనుంది. ఈ మేరకు బ్రాండ్ బ్యాండ్ కనెక్టివిటీ, స్పీడ్ ఇంటర్నెట్, తగిన వసతి కల్పనపైనా దృష్టి సారిస్తోంది. సర్వే తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఎక్కువ మంది ఆసక్తి చూపితే ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.

ప్రజలు హర్షించారు..గుర్తించని వారు గమనించలేక పోయారు. అందుకే గత ఎన్నికల్లో కాంగ్రెస్ వందసీట్లు గెల్చుకుని ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో అడుగుపెట్టింది. ఆ పార్టీ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. వయనాడ్‌తో పాటు రాయబరేలీలో కూడ రాహుల్ గెలిచి, వయనాడ్‌లో చెల్లెలు ప్రియాంకను మెల్లంగా లోక్‌సభ గడప తొక్కేలా చేశారు. అంతకుముందే తల్లి సోనియా రాజ్యసభలో చేరారు. మొత్తంగా కుటుంబం అంతా పార్లమెంటులో ఉన్నారు. ఇక మిగిలింది రాబర్ట్ వాధ్రా మాత్రమే. ఆయన కూడా కర్నాటక లేదా తెలంగాన నుంచి రాజ్యసభ మెట్లు తొక్కినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. అయితే ఇదంతా కాంగ్రెస్ వైపు కనిపిస్తున్న కోణం. మోడీ కోణం మరోటిగా ఉంది. కేవలం 240 సీట్లకే పరిమితమైన బిజెపి, మొన్నటి ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజార్టీ సాధించలేకపోయింది. ఈ క్రమంలో మళ్లీ కమలం ఆపరేషన్ మొదలవుతుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. తమ కాంగ్రెస్ ముక్త భారత్ వ్యూహంలో భాగంగా మెల్లగా అడుగులు వేసే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మరో ఐదేళ్ల వరకు అధికారం కోసం వేచిచూడక తప్పదు. ఈలోగా పార్టీలో ఉన్న వృద్ధనేతలకు అంతకాలం వేచిచూసే ఓపిక ఉండదు. రాజకీయాల్లో ఇప్పుడు తమ వయసురీత్యా కూడా రాజకీయాలు నెరపుతున్నారు. తాజాగా శశిథరూర్ మోడీకి దగ్గరవుతున్నారన్న సంకేతాలు...తుఫాన్‌కు ముందు ప్రశాంతత లాంటివనే చెప్పాలి. అయితే తాను పార్టీ వీడడం లేదని శశిథరూర్ స్పష్టం చేసారు. ప్రతి రాజకీయవేత్త పార్టీ మారు క్రమంలో చేసే సాధారణ ప్రకటన ఇది. అయితే ఒక్క శశిథరూర్ కోసం మోడీ ద్వయం ప్రయత్నించదని గుర్తించాలి. ఆయనతోపాటు మరికొందరి కోసం గాలం వేసివుంటారు. కాంగ్రెస్‌ను చీల్చి చెండాడడానికి సమయం కోసం ఎదురు చూస్తున్నారు. రాహుల్ నాయకత్వం పట్ల విశ్వాసం లేని వారు వీరివలలో పడడం ఖాయం. కేరళలో సొంతంగా ప్రజలలోఇమేజ్‌ను ఆసరా చేసుకొని వరుసగా నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికైన మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్ ఇప్పుడు పార్టీలో తిరుగులేని నేతగా వెలుగొందుతున్న రాహుల్ గాంధీపై తిరుగుబాటు ధోరణి ప్రదర్శిస్తున్నారు. వరుసగా హర్యానా,మహారాష్ట్ర, ఢిల్లీలలో ఘోర పరాజయాలు మూటగట్టుకున్న తర్వాత 'ఇండియా' కూటమిలోని భాగస్వామ్య పార్టీలు అన్ని దూరం అవుతున్న సమయంలో శశిథరూర్ వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీ శ్రేణులను కలవరం పరుస్తున్న మాట నిజం. 2019లో పార్టీ పరాజయం తర్వాత, 2020లో ఐదుగురు మాజీ ముఖ్యమంత్రులు, పలువురు ఎంపిలు, మాజీ కేంద్ర మంత్రులతో కలిసి 23 మంది పార్టీ అధినేత్రికి రాసిన లేఖలో సైతం తిరుగుబాటు ధోరణి ప్రదర్శించారు. ఈ క్రమంలో గులాం నబీ ఆజాద్, కపిల్ సిబల్ లాంటి వారు తమదారి తాము చూసుకున్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ఇకముందు సంపూర్ణ మెజార్టీతో తిరిగి అధికారంలోకి వస్తుందని నేతలకు నమ్మకం పోయింది. అందుకే శశిథరూర్ తిరుగుబాటును ఆ విధంగా కొట్టిపారివేయ లేము. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అక్టోబర్, 2022లో జరిగిన ఎన్నికల్లో గాంధీ కుటుంబం బలపరిచిన మల్లికార్జున్ ఖర్గేపై పోటీ చేసి మొత్తం 5000 మంది ఓటర్లలో 1500కు పైగా ఓట్లు సంపాదించడం పార్టీలో విస్తృత ప్రతిపాదికలో థరూర్‌కు గల మద్దతును తెలుపుతున్నది. నిజంగా ఆ నాడు థరూర్‌ను పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకొని ఉంటే నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ బలమైన ప్రాతిపదికను ఏర్పరచుకొని ఉండేదని పలువురు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ను కలిసేందుకు ప్రధాని మోడీ ప్రత్యేకంగా అమెరికాకు వెళ్లిన సందర్భంలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రమైన విమర్శలు గుప్పిస్తే, శశిథరూర్ మాత్రం ఫలవంతమైన పర్యటన అని పొగడ్తలతో ముంచెత్తారు. అక్రమ వలసదారులు అమానుష రీతిలో పంపడాన్ని మోడీ ప్రస్తావిస్తే బాగుండెడిది అని చురకలు అంటిస్తూనే టారిఫ్‌ల విషయంలో వెంటనే ట్రంప్ కఠిన నిర్ణయం తీసుకోకుండా చర్చల పేరుతో వాయిదా వేయగలిగారని కొనియాడారు. తమ రాజకీయ ప్రత్యర్థులను థరూర్ పొగడ్తలతో ముంచెత్తడం సహజంగానే కాంగ్రెస్ నేతలకు ఆగ్రహం కలిగించింది. విదేశీ పర్యటనలో ఉన్న థరూర్ తో వెంటనే మాట్లాడాలని స్వయంగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. ఫిబ్రవరి 18న రాహుల్‌ను కలిసిన థరూర్ తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో తన పాత్ర ఏమిటో ముందు స్పష్టం చేయమని రాహుల్ గాంధీని నిలదీశారు. పార్లమెంట్ చర్చలలో పార్టీ ప్రతినిధిగా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, పార్టీలో సైతం తనకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఏ కమిటీలో తనకు అవకాశం ఇవ్వడం లేదని నిలదీశారు. ఈ విషయాలపై ఎటువంటి సమాధానం ఇవ్వలేక రాహుల్ గాంధీ మౌనం వహించినట్లు తెలుస్తున్నది. అంతేకాదు, తాను ఇప్పటికీ పార్టీకి అందుబాటులోనే ఉన్నానని చెబుతూనే తన అవసరం లేదని పార్టీ భావిస్తే తనకూ వేరే మార్గాలు ఉన్నాయని ఆ తర్వాత స్పష్టంగా హెచ్చరించారు. అంటే థరూర్ ధిక్కార ధోరణి మొదలయ్యిందనే చెప్పాలి. ఇక్కడ ఒక్క థరూర్ మాత్రమే మనకు పైకి కనిపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పుట్టి ముంచడానికి అనేకులు సిద్ధంగా ఉండివుంటారు. కాంగ్రెస్‌కు బీటల వేయడంలో థరూర్ అడుగు వేస్తే మరికొందరు ముందుకు రావచ్చు. మహారాష్ట్ర తరహాలో కాంగ్రెస్ చీలిక అనివార్యం కావచ్చు. మోడీ ద్వయం ప్రశాంతతకు ఇది కారణం కూడా కావచ్చు. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. జమిలి ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి వంటి సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో తమ పీఠాన్ని బలోపేతం చేసుకునే పనిలో మోడీ ద్వయం ఏమైనా చేసే అవకాశం ఉంది.



ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27



ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

# మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు

**-తనకు పేరొస్తుందనే అడ్డుపుల్లలు వేస్తున్నారు**

**-అనుమతులు తీసుకుని వస్తే గండపెండేరం తొడుగుతా**

**-కాళేశ్వరంతో లింక్ ఉన్న ముగ్గురు అనుమానాస్పద మృతి**

**-కెటిఆర్ వీటిపై ఎందుకు స్పందించడం లేదు**

**-ఎఎల్‌బిసి సొరంగం వద్ద సహాయక చర్యలు ముమ్మరం**

**-మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం కేంద్ర కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఆరోపించారు. బుధవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ అంశాలపై స్పందించారు. ప్రధానితో భేటీ సందర్భంగా 5 ప్రధాన అంశాలపై విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ కమ్ రైలు ప్రాజెక్టు, డ్రైపోర్టు, రక్షణరంగ ప్రాజెక్టులకు సహకరించాలని కోరినట్టు తెలిపారు.'కాళేశ్వరంపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా చనిపోయారు. ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు. ఈ అనుమానాస్పద మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. జ్యుడిషియల్ విచారణ ఎందుకు కోరట్లేదు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై సాంకేతిక నివేదికలు రాకుండా ప్రస్తుతం ఏమీ మాట్లాడను. ఫోన్ ట్యాపింగ్ కేసులో విదేశాల్లో ఉన్న వారిని తీసురావాల్సిన బాధ్యత ఎవరిది? త్వరలో డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోంది. రాష్ట్ర విజ్ఞప్తులు ఐదింటికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం. కేబినెట్ ఆమోదం తేవాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, సంజయ్‌లదే. మెట్రో విస్తరణ కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్‌రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదు. కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ పనులు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పనులు మళ్లీ మొదలయ్యాయి. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు యత్నిస్తున్నాం. ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ వద్ద 11 సంస్థలు పనిచేస్తున్నాయి. సొరంగం వద్ద జరిగింది ప్రమాదం. కాళేశ్వరంలో జరిగింది డిజైన్, నిర్మాణ లోపంతో జరిగిన దుర్ఘటన. హైదరాబాద్‌కు మెట్రో రావడానికి ప్రధాన కారకుడు జైపాల్‌రెడ్డి. కేసీఆర్ వచ్చాక మెట్రో కోసం చేసిందేమీ లేదు. మెట్రో విస్తరణపై కేసీఆర్ పదేళ్లు తాత్సారం చేశారని మండిపడ్డారు. ప్రతి నెలా ఒకటో తేదీకి రూ.22,500 కోట్లు అవసరం. ప్రస్తుతం ఆదాయం రూ.18,500 కోట్లు మాత్రమే ఉంది. జీతాలకు రూ.6,500 కోట్లు, వడ్డీలకు రూ.6,800 కోట్లు చెల్లిస్తున్నాం. ఆదాయం రూ.22వేల కోట్లకు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం వివరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ సెలగంశెట్టి మృతిపై అనుమానాలున్నాయని, దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరో తేలాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేదార్ మరణంతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును బయటికి తీసి విచారణ చేస్తామని సీఎం చెప్పారు. త్వరలోనే కేదార్ మృతదేహం ఇండియాకు రానుందని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల మూడు అనుమానస్పద మరణాలు సంభవించాయని చెప్పారు. డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న అడ్వొకేట్ సంజీవ రెడ్డి, కేసు వేసిన రాజలింగమూర్తి మృతి చెందారని, వాటిపై కేటీఆర్ న్యాయవిచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీ గెలుపుకోసం పనిచేస్తోందని అన్నారు. సిబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఅరెస్ ను విలీనం చేసుకోవాలని ఆలోచనలో బీజేపీ ఉందని సీఎం చెప్పారు. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని, ఎందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు మానిటరింగ్ చేస్తోందని, విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న వారు కూడా అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా.? అని అన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పై కమిషన్ విచారణ సాగుతోందని చెప్పారు. రాత్రిరాత్రికి తాము ఎవరినీ అరెస్ట్ చేయబోమని, అది తమ విధానం కాదని సీఎం చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ కమీషన్లు రావనే ఎస్ఎల్బీసీ పనులను పక్కన పెట్టారని సీఎం అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎస్ఎల్బీసీని 100శాతం పూర్తిచేసి తీరుతామని చెప్పారు. పెరిగిన అంచనాలతో కలిపి 5000 కోట్ల లోపే ఎస్ఎల్బీసీ పూర్తవుతుందని, దీని ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు నీరందుతుందని చెప్పారు. తాను ప్రధాన మంత్రికి ఐదు విజ్ఞప్తులు చేసి, వినతిపత్రాలు అందించానని, వాటికి నిధులు తీసుకొస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సన్మానం చేస్తానని సీఎం చెప్పారు. ఆ క్రెడిట్ కూడా వాళ్లే తీసుకోవచ్చిన చెప్పారు. తన పాలన అద్భుతంగా ఉందని, ఎవరి ఫోన్లు వారే వింటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాళ్లు స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నారని చెప్పారు. తన కేబినెట్ లో అనుభవజ్ఞులైన మంత్రులు ఉన్నారని, వారి శాఖలను వారే సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి ఎంత మొత్తంలో పన్నులు కడుతున్నామో రాష్ట్రాలకు అంతే వాటా రావాలని అన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ చెబుతున్నారని, ఎలా వస్తాయో తనకు అర్థం కావడం లేదని సీఎం అన్నారు. 2014 నుంచి 2014 వరకు( బీఆర్ఎస్ ప్రభుత్వం) ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడు కూడా ఉందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్ట్ నర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. మెట్రో విస్తరణ జరిగితే తనకు పేరొస్తుందని అనుకుంటున్నారని చెప్పారు. అందుకే కేసీఆర్ హయాంలో జరగలేదు కాబట్టి ఇప్పుడు కూడా జరగొద్దని భావిస్తున్నారని అన్నారు. అందుకే కేంద్ర కేబినెట్ లో మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని చెప్పారు.

# శ్రీకాళహస్తిలో భక్తుల జనాహారం

మొదటిపేజీ తరువాయి...

మహా లఘు దర్శనానికి మాత్రమే పరిమితం చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తొలుత దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో బాపిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి.. స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామివారి దర్శనార్థం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. భక్తుల మనోభావాలను కాపాడటానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రాత్రి ఒంటిగంటకు మహా లింగోద్భవం జరుగుతుంది. సామాన్య దర్శనంతో పాటు రూ. 200, 500 రూపాయల ప్రత్యేక దర్శనాలను అధికారులు ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కోసం రెండు గంటల సమయం పడుతోంది. మహాశివరాత్రి నేపథ్యంలో 13 రోజులపాటు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల కారణంగా శ్రీకాళహస్తి విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా విరాజిల్లుతోంది. శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడా విమర్శలకు తావు లేకుండా శ్రీకాళహస్తి ఆలయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. భగవంతుని దృష్టిలో అందరూ సమానులేనని, సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకొని కొత్త మార్పులు చేశామన్నారు. గతంలో మాదిరి రాజకీయ స్వార్థంతో కాకుండా భక్తులందరికీ ఒకే రకమైన దర్శన భాగ్యం కల్పిస్తున్నా మన్నారు. ఇకపై ప్రతి ఏటా ఇలాంటి పద్ధతినే శ్రీకాళహస్తి ఆలయంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యే లాగా ఆలయంలో తిష్ట వేసుకొని అయిన వారికి దగ్గరుండి దర్శనాన్ని కల్పించే పద్ధతికి తాను స్వస్తి పలకడమే మార్పుకు కారణమని చెప్పారు. ఈ ఏడాది ఆలయంలో కొనసాగుతున్న మహాశివరాత్రి దర్శనాలపై భక్తులందరూ చాలా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. శివనామస్మరణతో మారుమోగిపోతోంది. భక్తులు బుధవారం తెల్లవారుజాము నుంచే బారులు తీరారు.

# దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

మొదటిపేజీ తరువాయి...



దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది.



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా వనదుర్గభవాని మాతకు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు..ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటు చేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్. వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మెదక్

చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, బస్సులు, విద్యుత్ దీపాలతో అలంకరణ, భక్తులకు త్వరగా దర్శనం కల్గించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో ఏడుపాయల్లో భక్తుల రద్దీ నెలకొందని చెప్పారు. జాతర సందర్భంగా వనదుర్గా భవాని మాత ప్రధాన ఆలయాన్ని, మండపాన్ని, ధ్వజస్తంభాన్ని రంగు రంగుల పువ్వులతో శోభాయమానంగా అలంకరించాలన్నారు.ఏడుపాయల మహా జాతర ప్రధానంగా మూడు రోజులు జరుగుతుంది. నేడు మహాశివరాత్రి, రెండో రోజు జాతర వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బండ్ల బోనాలు ఊరేగింపు,మూడో రోజు ఆదివారం రథోత్సవం ఉంటాయన్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, బస్సులు, హెల్త్ క్యాంప్ లు, గజ ఈతగాళ్లు ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, గ్రంధాల య సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల దుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబం సమేతంగా పట్టు వస్త్రాల సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగసానిపల్లి లో ఉన్న ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల జాతర శివరాత్రి మొదలుకొని మూడు రోజులు జరుగుతుందని ఈ జాతరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు , ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా ప్రజలు పాడిపంటలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొట్లపల్లిలో ఆధ్యాత్మిక శోభ

### భక్తులతో కిక్కిరిసిన పొట్లపల్లి
### శివయ్యను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్





హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: ఉపవాస జాగరణలతో ఎంతో విశిష్టతతో కూడిన మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయిన హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో గల శివాలయాలను బుధవారం రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లు దర్శించుకున్నారు. ముందుగా రాష్ట్ర ప్రజలకు మంత్రి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు,ఆ మహా శివుని ఆశీస్సులతో రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో ఆయురోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా చూడాలని శివయ్యను ప్రార్థించారు. శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలకు వెళ్ళే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందనీ వెల్లడించారు. కోహెడ మండలం గొట్లమిట్ట గ్రామంలోని పాత శివాలయం ను దర్శించుకుని పూజలు నిర్వహించారు కొత్తగా చేపట్టిన ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు నియోజకవర్గ పరిధిలో గల కొన్ని ఆలయాలకు పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు అనంతరం హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి లో స్వయం భూ గా కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలసిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ పూజారులు మంత్రికి వేదమంత్రోచ్చారణలతో స్వాగతం పలికారు అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో ముచ్చటించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ,భక్తులకు అందుతున్న సౌకర్యాలు గురించి తెలుసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వర త్వరగా క్యు లైన్ లలో ఉన్న భక్తులను దర్శనానికి పంపించాలని అధికారులకు సూచించారు, అక్కడే ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ లో హెల్త్ చెకప్ చేయించుకున్నారు. పొట్లపల్లి స్వయం భూ రాజరాజేశ్వర స్వామి హుస్నాబాద్ ప్రాంత వాళ్ళే కాకుండా ఇతర జిల్లాల వాళ్ళు కూడా కొంగు బంగారం గా కొలుస్తూ పెద్ద ఎత్తున ప్రతి సోమవారం స్వామి వారిని దర్శించుకుంటారు. బుధవారం ఉదయం నుండే స్వామివారికి అభిషేకాలు జాగరణ లతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.భవిష్యత్ లో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్త నేను చాలా సంవత్సరాలుగా పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి శివరాత్రి కి దర్శించుకుంటున్న అన్నారు.మహా శివరాత్రి సందర్భంగా అధికారులు తో ముందే సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది,ఈసారి ఆరెపల్లి నుండి పందిల్ల వరకు వయ పొట్లపల్లి మీదుగా డబుల్ రోడ్డు వేయడం జరిగింది, భక్తులకు శాశ్వత డ్రింకింగ్ వాటర్ అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం అన్నారు, ఈ ప్రాంతం అంత ప్రాజెక్ట్ లు పూర్తయి మంచి పంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండలని అందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండలని ఆ రాజ రాజేశ్వర స్వామిని వేడుకుంటున్నా అన్నారు.

## మహాశివ రాత్రి ఆధ్యాత్మిక జాగృత రాత్రి
## -ప్రఖ్యాత చితకారులు రుస్తుం




సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: తెలంగాణ అస్తిత్వం హాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ లో మంగళవారం 'శివోహం' క్యాన్వాస్ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించి, అందరికి మహాశిరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిరి, పండుగలు సంస్కృతిని కళావంతం చేస్తాయని మహాశివరాత్రి నాడు ఓం నమః శివాయ పంచాక్షరి జప నాదంతో అనుకున్నవి నెరవేరాలని కోరుకుంటూ, అభద్రతా భావాలను అధిగమిస్తూ, ఆధ్యాత్మిక భక్తి భావనలో పునీతులై భక్తులు ప్రతి జీవిలో శివశక్తి, సర్వేశ్వర విశ్వేశ్వర ఈశ్వర తత్వాన్ని దర్శించుకొని సోదర భావం, సహజీవనం, ఐకమత్యంతో మెదులుతారు. తద్వారా సమాజం వాసుదైక కుటుంభంగా ప్రపంచ నలుమూలలు యుద్దాలు కరువు కాఆటకాలు నిరుద్యోగ సమస్యలు సమసిపోయి సకలజనులు సోదరభావం ఎదుటివారి భావాలు గౌరవిస్తూ సుఖసంతోషాలతో శాంతిభద్రతలతో కష్ట సుఖాల్లో ఐక్యంగా ఉండాలని, తెలంగాణలో భక్తి పారవశ్యం ఆధ్యాత్మిక ఆర్థిక వనరుల సంక్షేమాలు అందరికి అందుతున్న తీరు భారతదేశానికి ఆదర్శం కావాలని దేశభక్తులు సేవాతత్పరులు, శాంతికాముకులు, సజ్జనులు భిన్నత్వంలో ఏకత్వం ఐక్యతను కోరుకుంటున్నారని మానవతా చిత్రకారులు రుస్తుం తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరుప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్రెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం, ఎండి సాధిక్ తదితరులు పాల్గొని మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రెండోరోజూ ముగిసిన వంశీ విచారణ

### -మైనింగ్ తవ్వకాలప తెలియదని సమాధానం
### -సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపులపై ఆరా

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రెండో రోజు విచారణ ముగిసింది. పోలీసులువంశీని 20 ప్రశ్నలు పైగా సంధించారు. నిన్నటి లాగే పోలీసులు అడిగిన కొన్ని ప్రశ్నలకు నాకు తెలియదు, సంబంధం లేదు అంటూ వంశీ సమాధానం చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో మైనింగ్ అక్రమా తవ్వకాలు జరిపారా అని వంశీని పోలీసులు ప్రశ్నించినట్టు సమాచారం. మైనింగ్‌కి తనకు ఎలాంటి సంబంధం లేదని.. కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సమాధానం ఇచ్చినట్టు సమాచారం. మంగళవారం పోలీసులు అడిగిన ప్రశ్నలకు వంశీ సరైన సమాధానం చెప్పలేదు. దీంతో.. ఈ రోజు టెక్నికల్ ఎవిడెన్సులు చూపించి అధికారులుప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టే ప్రయత్నం చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపులు వెనుక ఎవరెవరూ ఉన్నారు అనే కోణంలో పోలీసులు ప్రశ్నలు సంధించారు. సత్యవర్ధన్‌ను హైదరాబాద్ నుంచి విశాఖకు తీసుకుని వెళ్ళినప్పుడు ఎవరెవరు ఉన్నారని పోలీసులు ప్రశ్నించారు. అనంతరం.. వైద్య పరీక్షలు నిమిత్తం కృష్ణలంక పోలీసు స్టేషన్ నుంచి జీజీహెచ్‌కు తరలించారు. వల్లభనేని వంశీని కిడ్నాప్, బెదిరింపుల కేసులో అరెస్ట్ చేసిన విషయం విదితమే.. కాగా, వల్లభనేని వంశీ రిమాండ్‌ను మార్చి 11వ తేదీ వరకు పొడిగించింది కోర్టు.. వంశీ సహా నిందితుల రిమాండ్ పొడిగించారు. ఈ క్రమంలో.. వంశీతో పాటు మరో ఇద్దరిని పోలీసులు మూడు రోజులు కస్టడీలోకి తీసుకున్నారు. అతనిపై మరో రెండు కేసులు నమోదు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో రైతులకు ప్రభుత్వం అందించిన పరిహారం అందించకుండా 128 మంది రైతులను మోసం చేయడంపై కేసు నమోదు చేశారు. అలాగే తెలప్రోలుకు చెందిన శ్రీధర్ రెడ్డి వివాదం సెట్టిల్మెంట్‌లో పొలం రిజిస్ట్రేషన్ చేయిస్తానంటు భూమిని కబ్జా చేసినందుకు వంశీ ఆయన అనుచరులుపై మరో కేసు నమోదు అయింది. సీట్ ఏర్పాటు తరువాత నిన్న ఒక్క రోజే గన్నవరం నియోజకవర్గంలో వంశీ ఆయన అనుచరులుపై మొత్తం మూడు కేసులు నమోదు నమోదయ్యాయి. వంశీపై నమోదైన కేసుల అన్ని సీట్‌కు ఇవ్వాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. మరోవైపు వంశీ మూడు రోజుల కస్టడీని రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మంగళవారం మెమో దాఖలైంది. నిందితుల తరఫు న్యాయవాది తానికొండ



చిరంజీవి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో ఆ మెమో దాఖలు చేశారు. కోర్ట ఆదేశాల ప్రకారం నిందితులను విచారించే ప్రదేశం ముందుగా వారి తరఫున న్యాయవాదులకు తెలియజేయాలని, విచారణ సమయంలో మూడు నుంచి నాలుగుసార్లు నిందితులతో న్యాయవాదులు మాట్లాడుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ విషయాలను దర్యాప్తు అధికారులు తమకు తెలియజేయలేదని, అందువల్ల పోలీసు కస్టడీని రద్దు చేయాలని కోరారు. కాగా పోలీసుల విచారణ సమయంలో ఆహారం ముట్టుకోవడానికి వంశీ ఇష్టపడలేదని తెలిసింది. వంశీని విచారిస్తున్న ఏసీపీ దామోదర్ మధ్యాహ్న సమయంలో భోజనం చేయమని అడిగారు. తాను భోజనం చేయనని వంశీ సమాధానం ఇచ్చారు. తాగడానికి నీళ్లు మాత్రం ఇవ్వమని కోరారు. మిగిలిన ఇద్దరు నిందితులు భోజనాలు చేశారు.

## మద్యం ప్రియులకు జడ్జి సరికొత్త శిక్ష

నంద్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి26 : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడిన వారికి నంద్యాల జిల్లా బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సరికొత్త శిక్ష విధించింది. మద్యం అనర్థాలు, రహదారి నిబంధనలపై ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో నిల్చోవాలని తీర్పునిచ్చింది. పలు గ్రామాలకు చెందిన 47 మంది మద్యం ప్రియులను గుర్తించి న్యాయస్థానం ఎదుట పోలీసులు హాజరుపరిచారు. వారిలో పరివర్తన కోసం న్యాయమూర్తి షేక్ అబ్దుల్ రెహ్మాన్ ఈ ఉత్తర్వులిచ్చారు.

## జనసేనలోకి వైసిపి కార్పొరేటర్లు

ఒంగోలు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సిపి పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీ నేతలు.. టిడిపి, జనసేన పార్టీల్లో చేరుతున్నారు. ఇప్పటికే వైసిపి కీలక నేత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలో చేరారు. తాజాగా 20 మంది కార్పొరేటర్లతోపాటు ముగ్గురు కోఆప్షన్ సభ్యులు బాలినేని సమక్షంలో జనసేనలోకి చేరేందుకు సిద్ధమయ్యారట. వీరి చేరికలపై ఎప్పటి నుంచో చర్చలు జరుగుతున్నా.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అందుబాటులో లేకపోవడంతో ఆలస్యమైందని వార్తలొస్తున్నాయి. ఎట్టకేలకు నేడు వీరందరూ జనసేనలోకి చేరి ఆ పార్టీ కండువా కప్పుకోనున్నారు.

## ఉద్దేశపూర్వకంగానే ఎపి అధికారుల డుమ్మా

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. భేటీలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ పాల్గొన్నారు. ఈ సమావేశానికి కూడా ఏపీ నుంచి అధికారులు హాజరుకాకపోవడంతో గురువారం మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. ఏపీ అధికారులు హాజరుకాకపోవడంపై రాహుల్ బొజ్జా అసంతృప్తి వ్యక్తం చేశారు. బోర్డు సమావేశం ఏర్పాట్లు చేస్తే.. ఉద్దేశపూర్వకంగానే ఏపీ అధికారులు రాలేదని పేర్కొన్నారు. తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపాలని కోరారు. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఇప్పటికే ఏపీ సర్కారు ప్రతిపాదించింది. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ కోరింది.

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: రాష్ట్రం మళ్లీ రియల్‌రంగంలో పునరుత్తేజం దిశగా ఎదుగొందుతోంది. రియల్‌రంగంలోని ఒక్కో రంగం ఒక్కో తీరుగా వెలుగులీనుతోంది. జిల్లాల్లో కొంతమేర ఆదాయం తగ్గినప్పటికీ మెట్రో నగరం హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ రంగంలో ప్రధానంగా ఆఫీస్ స్పేస్‌లో దేశంలోనే గొప్ప నగరంగా మారుతోంది.రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ రంగం కాస్త వెనుకబడినట్లు అనిపించింది. సేల్స్ నెమ్మదించాయి. కొత్త లీజింగ్ ట్రాన్సాక్షన్స్ తగ్గిపోయినట్లు పలు కన్సల్టెన్సీలు రిపోర్టులు వెల్లడించాయి. అయితే మళ్లీ ఇప్పుడు ఈ ఆర్థిక సంవత్సరం చివర్లో కార్యాలయ స్థలాలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది.ప్రముఖ సంస్థలు తమ వ్యాపార విస్తరణ కోసం హైదరాబాద్ నగరాన్ని కీలక స్థానంగా భావిస్తున్నట్లు తెలిపింది. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ పెరిగేందుకు ఇక్కడ ఉన్న మౌలిక సదుపాయాలతో పాటుగా అనుకూలంగా ఉండే వ్యాపార విధానాలు, స్థిర ప్రభుత్వం వంటివి తోడ్పడుతున్నట్లు నివేదిక పేర్కొంది.ఇంకా ఇతర ప్రధాన మెట్రో నగరాలతో పోలిస్తే స్థిరాస్తి ధరలు అందుబాటులో ఉండటం.. నిపుణుల లభ్యత కూడా అనుకూలంగా ఉండటం వంటివి కారణంగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్‌పై ఇన్వెస్టర్లు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ఇతర సంస్థలు కూడా సానుకూలంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.సమీప భవిష్యత్ విస్తరణ ప్రణాళికలకు వీలుండేలా చూసుకోవడం సహా ఆధునిక వసతులు, కీలక ప్రాంతాల్లోని గ్రేడ్ ఏ కమర్షియల్ ప్రాజెక్టులకు ఎక్కువ డిమాండ్ ఉందని రిపోర్ట్ తెలిపింది.అంతర్జాతీయ సంస్థల నుంచి డిమాండ్ పెరుగుతుండడం, పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతున్న తరుణంలో హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ అంచనాలకు మించి పెరిగిపోతుందని.. రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సర్వీసెస్ సంస్థ –సీబీఆర్ఈ వెల్లడించింది.ఈ సంస్థ హైదరబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ప్రైసెస్ అసోషియేషన్ సంయుక్తంగా విడుల చేసిన నివేదికలో.. దేశీయంగా మిగతా నగరాలతో పోల్చితే ఆఫీస్ స్పెస్ కు హైదరాబాద్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారిందని ఈ నివేదిక వెల్లడిస్తోంది. రానున్న రోజుల్లో ఈ డిమాండ్ ఇలానే పెరుగుతూ.. 2030 నాటికి 20 కోట్ల చదరపు అడుగులకు చేరుకుంటోందని వెల్లడించింది.ప్రస్తుతం నగరంలో 1.37 కోట్ల చదరపు అడుగుల మేర ఆఫీస్ స్పేస్ వినియోగంలో ఉన్నట్లు తెలిపిన ఈ నివేదిక.. గత పదేళ్లతో పోల్చితే దాదాపు మూడు రెట్ల ఆఫీస్ వంటి రంగాలు ఎక్కువగా ఆఫీస్ స్పేస్ రెంట్‌కు తీసుకున్నట్లు వెల్లడైంది.మొత్తంగా టెక్నాలజీ సంస్థల వాటానే 31శాతంగా ఈ నివేదిక వెల్లడించింది. గతంలో ఐటీ రంగాలకు చెందిన సంస్థల నుంచి 30-35 శాతం డిమాండ్ ఉంటుండేది. కానీ.. ఇప్పుడు ఇతర రంగాల నుంచి సైతం పోటీ ఎక్కువ అవుతుండడం, ఆయా రంగాల సంస్థలు ఎక్కువగా ఆఫీస్ స్పేస్ రెంటుకు తీసుకుంటుండడంతో ఐటీ సంస్థల వాటా తగ్గిపోతున్నట్లు నివేదిక తెలిపింది.మొత్తంగా హైదారాబాద్ నగరంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా, బయో టెక్నాలజీ, ఫైనాన్స్ రంగాల సంస్థలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు, ఇక్కర అద్దెలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు ఎక్కువగా ఏర్పాటవుతున్నాయి.రెండేళ్ల కాలంలోనే ఈ సంస్థల ఆఫీస్ స్పేస్ వినియోగంలో 12శాతం వృద్ధి రేటు నమోదైంది. గతేడాది ఆఫీస్ స్పేస్ తీసుకున్న మొత్తం సంస్థల్లో బీసీసీల వాటానే 43శాతంగా ఉండడం ఆశ్చర్యపరుస్తోంది. ఈ సంస్థల ఏర్పాటులో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.జీసీసీల్లో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ నగరం రెండో స్థానంలో ఉంది. గత ఏడాదిలో 53 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాన్ని జీసీసీలు అద్దెకు తీసుకున్నాయి.

### రానున్న పదేళ్లలో 1.5 రెట్ల మేర పెరుగుదల

రానున్న ఐదేళ్లల్లో హైదరాబాద్ ఆఫీస్ స్పేస్ గిరాకీ 1.5 రెట్లు పెరుగుతుందని ఈ నివేదిక అంచనా వేస్తోంది. ఈ స్థాయిలో ఆఫీస్ స్పేస్ పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రధాన కారణమని విశ్లేషించిన నివేదిక.. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్యపడుతోందని ప్రశంసించింది.మౌలిక సదుపాయాల అభివృద్ధిపై నిరంతరం దృష్టి సారించడంతో పాటు, ఆఏ, రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో పెరుగుతున్న పెట్టుబడులతో హైదరాబాద్ కు ఈ డిమాండ్ ఏర్పాటినట్లు తెలుపుతోంది.అలాగే.. ఇక్కడి బలమైన పర్యావరణ వ్యవస్థ, నైపుణ్యం కలిగిన యువత లభిస్తుండడంతో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ ఏర్పాటు సాధ్యమవుతోందని తెలిపింది. పైగా నగరంలో తక్కువ ధరల్లోనే అద్భుతమైన స్పేస్ అందుబాటులోకి రావడంతో పాటు ఇక్కడి వసతులు, వనరులు పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకంగా పనిచేస్తున్నట్లు నివేదిక తెలిపింది.

# బంగారం కోసం వృద్ధురాలు హత్య

## ఇంట్లోని బావిలోనే శవం పడవేసిన దుర్మార్గులు

వికారాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: డబ్బు, బంగారం కోసం దుండగులు ఎంతటి దానికైనా తెగిస్తున్నారు. వృద్ధులు, పెద్దలు, చిన్న పిల్లలు అని తేడా లేకుండా చంపేస్తున్నారు. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. తాజాగా.. బంగారం కోసం ఓ వృద్ధురాలిని హత్య చేసిన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా కోట్పల్లి మండలం కోట్ మర్పల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం ఓ వృద్ధురాలిని అదే గ్రామానికి చెందిన కొందరు దుండగులు హత మార్చారు. అర్ధరాత్రి సమయంలో వినోద అనే వృద్ధురాలిని చంపేసి.. ఆమె ఇంట్లోనే ఉన్న బావిలో పడేశారు. అదే గ్రామానికి చెందిన రాజు, నర్సింలు, షఫీయుద్దీన్ ఈ ముగ్గురు కలిసి అర్ధరాత్రి ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న బంగారం.. 21,000 నగదు ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో వృద్ధురాలు నిద్రలో నుంచి లేచి ఆ ముగ్గురిని చూసి అరిచింది. తాము చోరీ చేసిన విషయాలు బయటకు చెప్తుందని భావించి ముగ్గురు కలిసి వృద్ధురాలిని చంపేసి ఇంట్లోనే ఉన్న బావిలో గుర్తు పట్టకుండా పడేశారు. అంతేకాకుండా.. వారి ఆనవాళ్లు తెలియకూడదని ఇంట్లో ఉన్న బీరువాను తగలబెట్టేశారు. అదే గ్రామానికి చెందిన స్థానికులు.. ఈ ముగ్గురు వినోద ఇంటి చుట్టూ అర్ధరాత్రి తిరగడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో.. పోలీసులు చాలా చకచక్యంగా ముగ్గురును అరెస్ట్ చేసి విచారించగా వృద్ధురాలి వినోదను తామే డబ్బు, బంగారం కోసం హత్య చేసినట్టు ఒప్పుకున్నారు. మృతురాలి కుమార్తె విమలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేసి ఈరోజు మీడియా ముందు ప్రవేశపెట్టారు. వారి వద్ద నుంచి పోలీసులు బంగారం లాకెట్, రూ.21,000 స్వాధీనం చేసుకున్నారు.

# పారదర్శక పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు



విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: కృష్ణా–గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను తావులేకుండా, పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ లక్ష్మీశ సందర్శించి, పక్రియను పరిశీలించారు. చెక్ లిస్ట్ ప్రకారం సామగ్రి అందుతోందో.. లేదో చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 112 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు విజయవాడ, తిరువూరు, నందిగామలోని డిస్టిబ్యూషన్ కేంద్రాల ద్వారా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ మెటీరియల్‌కు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేదని.. 18 రూట్లలో సిబ్బందిని, మెటీరియల్‌ను తరలించేందుకు వాహనాలు, భద్రతా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. 78,063 మంది ఓటర్లు ఉన్నారని.. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామని.. పోలీసు శాఖ ఆధ్వర్యంలో 450 మంది పోలీసు సిబ్బందితో పాటు తక్షణ స్పందన బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి, సందేహాలను నివృత్తి చేసినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్జర్వర్లు ఉంటారని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లలోని పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సజావుగా పోలింగ్ జరిగేలా చూడటం జరుగుతుందన్నారు. ఈవీఎం కాకుండా బ్యాలెట్ పేపర్‌తో ఎన్నిక జరగనున్నందున సిబ్బందికి రెండుదశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల నిర్వహణపై సమగ్ర శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పటిష్ట భద్రతతో బ్యాలెట్ బాక్సులను స్టాం÷–రగ్ రూమ్‌లకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు మీడియా కీలక భాగస్వామ్యం అందిస్తోందని.. ఇదేవిధంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లు, అధికారులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.





మదనపల్లె, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలంలో అనంతపురం గంగమ్మ తల్లిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా.. మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. కాగా.. మార్చి 1, 2 తేదీలలో అనంతపురం శ్రీ గంగమ్మ జాతర జరగనుంది. జాతర సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. భక్తులను దృష్టిలో ఉంచుకొని అందరికీ అమ్మవారి దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి ప్రసాదాలను అందజేస్తామని చెప్పారు. జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.. గంగమ్మ జాతర విజయవంతం కోసం అధికారులు సహకరించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

# బిందె తీర్థంతో త్రికూటేశ్వరుడికి తొలిపూజ



నరసరావుపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: పల్నాడు జిల్లా నరసరావుపేట సమీపంలోని కోటప్పకొండపై మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజాము 2 గంటలకు బిందెతీర్థంతో శ్రీత్రికోటేశ్వర స్వామికి తొలిపూజ ప్రారంభమైంది. అనంతరం ఆలయ పండితులు అభిషేకాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే అరవిందబాబు, ఆలయ ఈవో చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిపూజ మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసుశాఖ 3 వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. కోటప్పకొండపై డ్రోన్ ప్రమాదం జరిగింది. శాంతిభద్రతల పర్యవేక్షణకు పోలీసులు డ్రోన్ ఉపయోగించగా.. సాంకేతిక సమస్యతో అది ఒక్కసారిగా సమీపంలోని క్యాంటీన్ పైనున్న విద్యుత్ తీగలపై పడింది. దీంతో అక్కడి ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు వచ్చాయి. ఈ ఘటనతో క్యాంటీన్‌ను మూసివేశారు. ప్రమాద సమయంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ అక్కడే ఉన్నారు. ఎస్పీ స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షించారు.

# నేడు మూడు ఎమ్మెల్సీలకు ఎన్నిక

## భారీగా ఏర్పట్లు చేసిన ఇసి అధికారులు






అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరగనున్న ఎన్నికకు ఏర్పట్లు పూర్తి చేశారు. అధికారులు బ్యాలెట్ పత్రలతో తమ ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఇందుకోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాన పక్షాల అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా ఉంది. ఉమ్మడి గుంటూరు–కృష్ణా, తూర్పు–పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ గురువారం జరగనుంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రచారం జరగడంతో ప్రాధాన్యం నెలకొంది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కూటమి తరపున రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు తెదేపా అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారికి రెండుచోట్లా పీడీఎఫ్ నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. ఈ రెండు స్థానాల్ని దక్కించు కునేందుకు కూటమి పార్టీలు సర్వశక్తులూ ఒడ్డి ప్రచారం చేశాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ముగ్గురు ప్రధాన అభ్యర్థుల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్టుగా ఉంది. అక్కడ ఏపీటీఎఫ్ అభ్యర్థికి అధికార కూటమిలోని తెదేపా, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించాయి. కొందరు భాజపా నాయకులు మాత్రం పీఆర్‌టీయూ అభ్యర్థికి మద్దతిస్తున్నారు. వైకాపా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంది. ఉమ్మడి గుంటూరు–కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గం, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, పాకలపాటి రఘువర్మ మరోసారి అదృష్టాన్ని పరీక్షించు కుంటున్నారు. ఉమ్మడి తూర్పు–పశ్చిమగోదావరి పట్టభద్రుల స్థానానికి అత్యధికంగా 35 మంది, కృష్ణా–గుంటూరు స్థానానికి 25 మంది, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ స్థానానికి పదిమంది పోటీలో ఉన్నారు. ఉత్తరాంధ్రలో నువ్వానేనా అన్నట్లుగా పోటీ ఉంది. ఇక్కడ ప్రస్తుత ముగ్గురి మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్టుగా ఉంది. రఘువర్మ తరఫున ఉత్తరాంధ్రలోని కొన్ని ఉపాధ్యాయ సంఘాలతో పాటు, తెదేపా, జనసేన పార్టీల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు పనిచేస్తున్నారు. బరిలోంచి వైదొలగిన సుంకరి శ్రీనివాసరావు కూడా రఘువర్మకు మద్దతుగా నిలిచారు. పీఆర్‌టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడిని ఆరెస్సెస్‌తో సంబంధం ఉన్న ఒక ఉపాధ్యాయ సంఘం బలపర్చడంతో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ సహా మరికొందరు భాజపా నేతలు ఆయనకు మద్దతిస్తున్నారు. విజయనగరం జిల్లాలో ఈ ఇద్దరు అభ్యర్థుల వర్గీయులు మొదటి ప్రాధాన్యత ఓటు ఒకరికి, రెండో ప్రాధన్యతా ఓటు మరొకరికి పరస్పరం వేసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. శ్రీకాకుళం జిల్లాలో యూటీఎఫ్ బలంగా ఉంది. గత ఎన్నికల్లో రఘువర్మకు యూటీఎఫ్ మద్దతివ్వగా, ఈసారి యూటీఎఫ్ నుంచే అభ్యర్థి బరిలోకి దిగడంతో ఆయన విజయావకాశాలపై కొంత ప్రభావం పడుతుందని భావిస్తున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి, పీడీఎఫ్ అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. అధికార కూటమి తరపున బరిలో నిలిచిన తెదేపా నేత పేరాబత్తుల రాజశేఖరం విజయానికి ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన తెదేపా, జనసేన, భాజపా నాయకులు గట్టిగా పనిచేస్తున్నారు. పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవుల్ని గెలిపించేందుకు సీపీఎంతో పాటు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు కృషిచేస్తున్నాయి. గత ఎన్నికల్లోలా భారీ ప్రచారాలు, విందులు వినోదాల హడావుడి ఈసారి లేదు. చాపకింద నీరులా అభ్యర్థులు ప్రచారం కొనసాగించారు. ధనప్రభావం కొంచెం ఎక్కువే ఉంది. కృష్ణా–గుంటూరు స్థానంలో హోరాహోరీ పోటీ ఉంది. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఎన్నిక ఆసక్తికరంగా మారింది. బరిలో 25మంది ఉన్నా ప్రధానంగా కూటమి అభ్యర్థి, తెదేపా సీనియర్ నేత, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మధ్యే ఉంది. ఎన్నికల ప్రకటన వెలువడక ముందే ఆలపాటి అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఆయన అన్నింటా ఒకడుగు ముందే ఉన్నారు. అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో తెదేపా, జనసేన, భాజపా నాయకుల్ని ఒకతాటిపైకి తెచ్చి వారి అండతో ఓటర్ల మద్దతు కూడగట్టారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న కేఎస్ లక్ష్మణరావు పీడీఎఫ్ తరఫున ఐదోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఉపాధ్యాయ సంఘాలు, వామపక్షాలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాల్లో పట్టు ఉండటం లక్ష్మణరావుకు కలిసొచ్చే అంశం. పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చిన అనుభవం ఉండటంతో పట్టభద్రులతో నేరుగా సంబంధాలు ఉన్నాయి. వామపక్ష అనుబంధసంఘాలు లక్ష్మణరావు తరఫున ప్రచారం చేయడంతో ఎక్కువమందిని కలవగలిగారు. కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారన్న నమ్మకం. విస్తృతంగా ఓటర్ల నమోదు చేపట్టి, ఇంటింటి ప్రచారం చేయడం. ఎస్టీయూ, నోబుల్ టీచర్స్ అసోసియేషన్, టీఎన్‌యూఎస్, ఏపీటీఎఫ్, ఆఎ÷–టా తదితర సంఘాల మద్దతు. మూడు దశాబ్దాలకుపైగా రాజకీయాల్లో ఉండడం, ఎమ్మెల్యే, మంత్రిగా పలువురితో పరిచయాలు కలసి వస్తున్నాయి.

## ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు జరిగే ఎన్నికలకు చర్యలు తీసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు పరిశీలించారు. కలెక్టరేట్ లోరెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ పక్రియ కొనసాగింది. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విధుల్లో పాల్గొనే టీచర్లు, గ్రాడ్యుయేట్లు మొత్తం 255 మందికి పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వగా, 195 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ డ్యూటీ వేసిన లెటర్, ఐడీ కార్డును పరిశీలించాక ఓటు వేసేందుకు అనుమతించారు. పోలీస్ బందోబస్తు మధ్య ఓటింగ్ సమాగ్రిని తరలించారు.



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: శాసనసభ ప్రతినిధి, ఫిబ్రవరి 26: ఆంధ్రప్రదేశ్‌లో గురువారం మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మూడు స్థానాల ఎమ్మెల్సీ ఎన్నికలు టీడీపీకి అగ్ని పరీక్షగా మారాయి. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో ఖర్మ కాలి టీడీపీ ఒక్కచోట ఓడినా, కూటమికి తొమ్మిది నెలలకే కౌంట్‌డౌన్ మొదలైనట్టే అనే చర్చ సర్వత్రా జరుగుతోంది. ఎందుకంటే రెండు పట్టభద్రుల స్థానాల ఎన్నికలు 67 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించనున్నాయి. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలకు సర్వం సిద్ధమయ్యాయి. ఒక్కో స్థానంలో రాజకీయ అనుకూలతలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఉత్తరాంధ్రలో ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు టీడీపీ, జనసేన . పీఆర్‌టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడికి బీజేపీ, అలాగే పీడీఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరికి యూటీఎఫ్, అంతర్గతంగా వైసీపీ మద్దతు ఇస్తున్నాయి. ఉత్తరాంధ్రలో యూటీఎఫ్ బలంగా ఉంది. మరీ ముఖ్యంగా విజయగౌరి ఉపాధ్యాయ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనడంతో మంచి పేరు సంపాదించారు. మొత్తం ఓటర్లు 22,493 మంది. మహిళా ఉపాధ్యాయులు అత్యధికంగా విజయగౌరికి మద్దతు పలికే అవకాశం వుందని అంటున్నారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థుల్లో రఘువర్మ సిటింగ్ ఎమ్మెల్సీ. గాదె శ్రీనివాసులునాయుడు గతంలో రెండుసార్లు ఎమ్మెల్సీగా పని చేశారు. అయితే ఈ ఇద్దరి పాలనారీతుల్ని ఉపాధ్యాయులు

సామాజిక వర్గాలు ఇద్దరికీ కలిసి వచ్చే అవకాశం వుందని అంచనా. పీడీఎఫ్ అభ్యర్థికి వైసీపీ పరోక్ష మద్దతు తోడైంది. టీడీపీ అభ్యర్థికి కూటమి మద్దతు ఉన్నప్పటికీ, వాళ్లలో అసంతృప్తి నష్టం చేస్తుందనే భయం వుంది. ఇక్కడ గెలుపుపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారంటే, హెూరాహెూరీ ఏ రేంజ్‌లో వుందో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల స్థానంలో టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు మధ్య ప్రధానంగా పోటీ జరుగుతోంది. అయితే ఎక్కువ అవకాశాలు లక్ష్మణరావుకే ఉన్నట్టు క్షేత్రస్థాయి అభిప్రాయాలు తెలియజేస్తున్నాయి. అధికారికంగా వైసీపీ పోటీ చేయకపోయినా, టీడీపీని ఓడించాలన్న ఏకైక కారణంతో పీడీఎఫ్ అభ్యర్థికి ఓట్లు వేయనున్నారు. అంతేకాకుండా, లక్ష్మణరావు ఇప్పటికి నాలుగుసార్లు ఎమ్మెల్సీగా పని చేసిన అనుభవం ఉంది. ఉద్యోగ, ఉపాధ్యాయ , విద్యారంగ సమస్యలపై చట్టసభలో గళమెత్తిన నాయకుడిగా మంచి గుర్తింపు వుంది. ఆలపాటిపై కూటమిలోనే వ్యతిరేకత వున్నట్టు సమాచారం. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత డీఎస్సీ నిర్వహణలోనూ, అలాగే నిరుద్యోగ భృతి హామీని నిలబెట్టుకోవడంలోనూ, ఇటీవల గ్రూప్-2 పరీక్ష నిర్వహణలో ప్రభుత్వ ఉదాసీన వైఖరి, మరీ ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల గురించి అసలు పట్టించుకోకపోవడంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. ఇవన్నీ మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ప్రభావం పడుతుందనే భయం టీడీపీని వెంటాడుతోంది. ఒక్కచోట ఓడినా నెగెటివ్ సంకేతాలు బలంగా జనంలోకి వెళ్లి, ఇక కూటమి సర్కార్ అని అయిపోయిందని అనుకుంటారనే భయం వాళ్లలో వుంది. ఒకవేళ మూడు చోట్లా ఓడిపోతే మాత్రం కూటమి సర్కార్ చాప చుట్టేయడం ఖాయం. గెలిస్తే, గండం గట్టెక్కినట్టే.

చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతులు టి.పవన్ (17), పి. దుర్గాప్రసాద్ (19), పి.సాయి కృష్ణ (19), ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19)గా గుర్తించారు. వీరంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ

కామారెడ్డి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: గురువారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్కేంద్రాల్లో సామగ్రిని పంపిణీ చేసినట్లు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డిలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో బుధవారం సామగ్రిని పంపిణీ చేసారు. ఎన్నికల సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలన్నారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం 29 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు 16,410 మంది, టీచర్? ఓటర్లు 2,011 మంది ఉన్నారని తెలిపారు.

# వెంకన్న స్వర్ణోత్సవ వైభవం వెల్లి విరియాలి

**- బ్రహ్మోత్సవాలకు చిన్న జీయర్ స్వామి కి ఆహ్వానం**

**- సమన్వయం తో ఉత్సవాలను నిర్వహించాలి**

**- స్వర్ణోత్సవ వేడుకలకు లక్ష రూపాయల విరాళం**

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 50 ఏళ్లు పూర్తయితున్న సందర్భంగా స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా నిర్వహించాలాని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఈ ఆలయం ఎంతో ప్రాచస్యం కలిగిఉందని అంతే గౌరవం ఉండేల బ్రహ్మోత్సవాలు నిర్వహించాలాన్నారు.. 1971 లో పెద్ద జీయర్ స్వామి వారి కరకములచే ప్రతిష్ట జరిగిందని, అదేవిదంగా 1991లో చిన్న జీయర్ స్వామి స్వహస్తాలచే ఆలయ గోపుర ప్రతిష్ట కార్యక్రమం జరిగిందన్నారు.. ఇప్పుడు కూడా అర్ధశాతబ్దపు ఉత్సవాలు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి చె జరగడం మన అదృష్టం ఇందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.. ఈ వేడుకలు ఘనంగా అగంగరంగా వైభవం గా నిర్వహించాలని చెప్పారు.. అందుకు అందరు సమన్వయం తో రాజకీయాలకు అతీతంగా జరిపించాలన్నారు. ..నాడు ఆలయ నిర్మాణం లో భాగస్వామ్యం అయిన కొమ్మ వెంకటేశం, జిల్లా వెంకటేశం, సోహన్ లాల్, పబ్బ చంద్రయ్య గారు ఉన్నారు వారి కుటుంబాలను, అదేవిదంగా 50 ఏళ్ల పాటు ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరిని సన్మానం చేసుకోవాలన్నారు.. 5 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వామ్యం అయి బాధ్యత లు తీసుకోని చేయాలని తెలిపారు. చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణ మే 21 వ తేదీన కళ్యానోత్సవమ్, 22 వ తేదీన మహా కుంభాభిషేకం జరుగుతుందన్నారు. ఈ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలకు తన వంతు సహాయంగా రూ. లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు.. ఇలా అందరూ ముందుకు వచ్చి బృహత్కార్యం లో పాలు పంచుకోవాలన్నారు.

# వేములవాడలో శివరాత్రి సందడి



**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన బండి**

**రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్**

వేములవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

**నదీతీరాల్లో పుణ్యస్నానాలు..ఆలయాల్లో అభిషేకాలు**

నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: జిల్లాలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం తెల్లవారు జామునుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. శివనామస్వరంతో ఆలయాలన్నీ మార్మోగాయి. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. బాసర తదితర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. ఓం నమశ్శివాయా అనే మంత్రాక్షరితో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. భక్తులు ఓం నమశ్శివాయా అంటూ శివుడిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భక్తులు ఉదయం నుంచే శివాలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆయా ఆలయాల్లో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓం నమఃశివాయ నామ స్వరణతో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు. నిజామాబాద్ జిల్లాలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. జిల్లాలోని నీలకంతేశ్వరాలయం, శంభునిగుడి, బోధన్ ఏకచక్రేశ్వరాలయం, ఆర్మూర్ సిద్ధులగుట్ట ఆలయాలకు భక్తులు పోటెత్తారు. నీలకంటేశ్వరాలయం, శంభుని గుడి, భిక్కనూరు సిద్దిరామేశ్వర ఆలయం, నందిపేట్ పలుగుగుట్ట, బోధన్ చక్రేశ్వర శివాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. శివలింగానికి దండం పెట్టిన ఫోటోను కవిత షేర్ చేశారు. జిల్లాలోశివాలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిట లాడాయి. అన్ని ఆలయాల్లో శివనామస్మరణ మార్మోగిపోతోంది. భక్తులు ప్రత్యేక పూజలు చేసి, శివలింగాలకు అభిషేకం చేస్తున్నారు. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, ఆలయ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో మహా శివరాత్రి సందర్భంగా చెన్నూరు, గూడెం, లక్షెట్టిపేట, మంచిర్యాల, వేలాల గోదావరి ఘాట్ల వద్ద వేలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ధర్మపురి, బాసరలో గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో దర్వనం చేసుకున్నారు. వేలాల మల్లిఖార్జునస్వామి ఆలయం, కత్తెరశాల మల్లన్న, బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాల్లో శివరాత్రి శోభ సంతరించుకుంది. బాసర, సోన్, బ్రహ్మపురి వద్ద గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. శైవ క్షేత్రాల్లో భక్తుల పూజలు కొనసాగుతున్నాయి. కదిలి పాపహరేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. కొమురం భీం జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా వాంకిడి శివకేశవ ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ఈజ్ గాం శివమల్లన్న జాతరకు భక్తులు భారీగా తరలి వచ్చారు.

## శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్త జనం

శ్రీకాళహస్తి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: దక్షిణ కైలాసంగా.. వాయులింగ క్షేత్రంగా పూజలు అందుకుంటున్న శ్రీకాళహస్తిలోని శ్రీజ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభంగా సాగాయి. తెల్లవారుజామున 2.30గంటల నుంచే భక్తులు కాళ హస్తీశ్వరుని దర్శనం కోసం బారులు తీరారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని స్వామి వారికి ఏకాదశ అభిషేకాలు నిర్వహించారు. అభిషేక ప్రియుడైన మహా దేవుణ్ని దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ మండపాలను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా పండ్లు..పూలను

**వేకువజాము నుంచే స్వామి దర్శనం**

**వైవిధ్యమైన పూలతో మంటపాల అలంకరణ**

తీసుకొచ్చి అలంకరింపజేశారు. విద్యుద్దీప కాంతులతో ఆలయ పరిసరాలన్నీ మిరుమిట్లు గొల్పుతున్నాయి. శివరాత్రి పర్వదినాన స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ..రథోత్సవం, కల్యాణోత్సవాల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు.

# ఉమ్మడి జిల్లాలో శివనామస్మరణం

## శైవాలయాలకు పోటెత్తిన భక్తులు

నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షుత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నల్లగొండ జిల్లాలోని శైవక్షేత్రాల్లో భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. చెర్వుగట్టు, పానగల్, వాడపల్లి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది.సూర్యాపేట జిల్లాలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పిల్లలమర్రి, నాగులపాటి అన్నారంలోని ప్రాచీన శివాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మేళ్లచెరువు శ్రీస్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. పిల్లలమర్రి, నాగులపాటి అన్నారం, మెళ్లచెర్వు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయాల్లో తెల్లవారు జాము నుంచే భక్తులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచే శివాలయాల్లో భక్తులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. నల్గొండలోని పురాతన ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సూర్యాపేట పిల్లలమర్రి, మేళ్ల చెర్వు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల ఆధ్యాత్మిక సందడి నెలకొంది. చెర్వుగట్టు పార్వతీజడల రామలింగేశ్వర స్వామి, వాడపల్లి ఆగస్తేశ్వర స్వామి దేవాలయాలల్లో భక్తులు పూజలు నిర్వహించారు. గద్వాల జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా అలంపూర్ ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. కీసర గుట్టలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. స్వామివారిని దర్శించు కునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భద్రాద్రిలో మహాశివరాత్రిని పురస్కరించుకుని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. అన్నపురెడ్డిపల్లి, మోతె వీరభద్ర స్వామి, పాల్వంచ రామలింగేశ్వర ఆలయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని శైవ క్షేత్రాలకు భక్తులతో పోటెత్తాయి. తీర్థాల సంగమేశ్వరాలయం, కూసుమంచి గణపేశ్వరాలయం, పెనుబల్లి నీలాద్రీశ్వరాలయం, బేతుపల్లి గౌతమేశ్వరాలయాల్లో భక్తుల రద్దీ కొనసా గుతోంది.

చేస్తే అదీ నేరమే. అలా జరగకుండా చూడడానికి ప్రత్యేక యంత్రాంగాలు ఉన్నాయి. కానీ రైల్వే విషయానికి వస్తే, రైల్వే చట్టం సెక్షన్ 147 అక్రమంగా ప్రయాణికులు రైల్వే బోగీలలో ఎక్కడం లేదా?

**సాధారణ టికెట్లకు పరిమితి లేదా?**

చట్టబద్ధమైన హక్కు ప్రకారం టికెట్ కొని రైలు ఎక్కి, రైల్వే ఆస్తిని దుర్వినియోగం చేయడం చేస్తే, అది నేరమని, అందుకు ఆరు నెలలకు మించని జైలు శిక్ష, వెయ్యి రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చని, ప్రత్యేక పరిస్థితులలో, తగు కారణాలు ఉత్తర్వులలో పేర్కొంటూ, ఐదు వందలు దాటని జరిమానాతో సరి పెట్టవచ్చని మాత్రమే నిర్దేశిస్తుంది. దానర్థం బోగీల సామర్థ్యంతో నిమిత్తం లేకుండా ఎన్ని టికెట్లయినా రైల్వే అమ్ముకోవచ్చు. అంత్యోదయ ఎక్స్ ప్రెస్ రూట్స్‌లో కూర్చుని సుఖంగా ప్రయాణించడానికి సౌకర్యాలున్న, రిజర్వేషన్ సదుపాయం లేని, అన్నీ సాధారణ బోగీలే ఉన్న రైళ్లు కూడా కొన్ని ఇప్పుడున్నాయి. కానీ, ప్రయాణికుల సంఖ్యను నియంత్రించే విధానం వీటిల్లోనూ లేదు. ఆదిలోనే, నిలబడటానికి కూడా అంగుళం స్థలం లేదని తెలిసినప్పటికీ, రిజర్వ్ చేయని సాధారణ టిక్కెట్ల జారీపై రైల్వే ఎటువంటి పరిమితిని విధించదు. అదే రిజర్వ్ చేసిన బోగీల విషయంలో వెయిటింగ్ జాబితా నిండిన తర్వాత టిక్కెట్లు ఇవ్వబడవు!

**రెండు రకాల ప్రయాణికులతో..**

నిజానికి రైలు ప్రయాణికులలో అత్యధికులు ప్రయాణించేది సాధారణ బోగీల్లోనే! మంది పడే ఇబ్బంది మనలాంటి వాళ్లకు ఏర్పడకుండా మాత్రం విధి విధానాలు ఉన్నాయి. ముందుగా ప్రయాణంలో బెర్తులు ఖరారు చేసుకున్న వారికే ఆ బోగీలలో ప్రవేశం. వేరెవరైనా బోగీలో ప్రవేశిస్తే, మనం ఫిర్యాదు చేయవచ్చు. తనిఖీల్లో పట్టుబడితే, బోగీ నుండి దింపేయవచ్చు. జరిమానాలు విధించవచ్చు. అంతేనా తగు మొత్తం చెల్లిస్తే మనం బజ్జోడానికి మెత్తలు పరిచిన బెర్తులు ఆహ్వానిస్తాయి. ఇంకొంచెం ఖర్చు పెట్టగలిగితే, ఎంచక్కా ఏ.సి. సౌకర్యంతో ప్రయాణించవచ్చు. తాజాగా ఉతికి ఇస్త్రీ చేసిన దుప్పట్లు, తలగడలు అమరుతాయి. అందులోనూ మళ్లీ పిండి కొద్దీ రొట్టె లాగా, మూడు, రెండు, ఒకటి తరగతులుంటాయి. అస్మదీయులకి అసౌకర్యం కలగకుండా చూడడానికి, ప్రత్యేకంగా మనతో పాటే ప్రయాణించే ఉద్యోగి కూడా ఉంటారు. అదే సయమంలో మనిషి కదలలేనంత కిక్కిరిసిన బోగీలలో, పాయిఖానాలలో, సామాన్లు భద్రపరచడానికి ఉద్దేశించిన పైనుండే చెక్క బల్లల పైన, కింద కష్టాలు పడుతూ, పిల్లలూ, వృద్ధులూ, రోగులు, గర్భిణీలూ సహా " దేవుడా నీవే దిక్కు" అనుకుంటూ రైలు ప్రయాణం చేస్తుంటే, కొండొకచో రైలు పెట్టెల కప్పు పైన లేదా గుమ్మలకు వ్రేలా డుతూ ప్రమాదాలకు తావిస్తుంటే, సభ్య సమాజానికి చీమకుట్టినట్టేనా ఉండడం లేదు. వార్తా పత్రికలలో, వార్తా చానళ్లలో పతాక శీర్షికలూ, బ్రేకింగ్ న్యూస్‌లూ చదివీ, వినీ నిట్టూర్చడం, లేదా "తెల్లారి లేస్తే చావు కబుర్లే" అని విసుక్కోవడం తప్ప, "ఇదేం న్యాయం" అని ప్రశ్నించే బలమైన గొంతులే వినబడడం లేదు.

**మనకు చీమకుట్టినట్టేనా ఉండదు!**

బెంగళూరులోని ఒక సినిమా హాలు 30 నిమిషాలపాటు వాణిజ్య ప్రకటనలు ప్రదర్శించి, ప్రేక్షకుల సమయాన్ని వృథా చేసిందని, అది అసమంజస వ్యాపార పద్ధతని ఒకరు ఫిర్యాదు చేస్తే, సంబంధిత జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్, ఫిర్యాదీ మానసిక వేదనకు పరిహారంగా ?.20,000/-, చట్టపరమైన ఖర్చులకు గాను మరో ?.8,000/, శిక్షాపరమైన నష్టపరిహారం కింద లక్ష రూపాయలు చెల్లించాలని ఆదేశించింది. మరి వినియోగదారుల పరిరక్షణ చట్టం సెక్షన్ 2(42) ప్రకారం తన ప్రయాణ నిమిత్తం రైల్వే టికెట్ ఉన్న ప్రయాణికుడు వినియోగదారుడుగానే పరిగణించబడతాడు. రైలు ప్రయాణికుల క్షోభ ముందు, ఈ ప్రేక్షకుని మానసిక వేదన ఏ పాటి? అయినా అదంతా చూసిన, తెలిసిన మనకి చీమకుట్టినట్టేనా ఉండదు! అనేక తీర్పులలో భారత సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగం ఆర్టికల్ 21 భారత పౌరులకు ప్రసాదించిన జీవించే హక్కు కేవలం పశు ప్రాయంగా బతకడం కాదని, అంతకంటే ఎంతో అధికమని, అది ప్రాథమిక హక్కు అని పలుసార్లు ప్రకటించింది. జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు హామీ ఇచ్చే రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఖైదీలకు కూడా వర్తిస్తుందని, అంటే వారు ఖైదు చేయబడినప్పటికీ ప్రాథమిక మానవ గౌరవానికి అర్హులని భారత సర్వోన్నత న్యాయస్థానం తేల్చింది. మరి సాధారణ బోగీల ప్రయాణికులు ఇందుకు నోచుకోకపోయినా మనకు పట్టదు.

**గౌరవ జీవనానికి భంగం కలగకుండా..**

మన ఈ ఉదాసీనతకు, వారూ మన సాటివారు కాకపోయినా, మన తోటివారన్న స్పృహ లేనందుకు, అందరం సిగ్గుతో తలదించుకోవాలి. ఇప్పటికైనా పౌర హక్కుల సంఘాలు, దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే వినియోగదారుల సలహా సంఘాలు, శాసన కర్తలు, ఈ విషయమై తక్షణమే దృష్టి పెట్టాలి. నిర్దిష్ట కాలపరిమితితో సాధారణ బోగీలలోనూ రాజ్యాంగం నిర్దేశించిన గౌరవ జీవనానికి భంగం కలగకుండా ప్రయాణించే హక్కు ఆచరణ రూపం దాల్చాలి. అప్పుడే ఈ మూక(గ) జీవాలకు ముక్తి లభిస్తుంది.

జిల్లాల పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఎలక్షన్ కమిషన్ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్ స్వీకరించారు. 22,397 మంది గ్రాడ్యుయేట్లు.. 950 మంది టీచర్ ఓటర్లు ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన తరువాత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు 56 కాగా, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీల్లో ఉన్న అభ్యర్థులు 15 బరిలో ఉన్నారు. జిల్లాలో పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్స్ కలిపి మొత్తం 185 మందిని కేటాయించారు. జిల్లా పరిధిలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలతోపాటు బోయినపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి మొత్తం 41 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 28, టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 13 కేంద్రాలు గుర్తించారు. జంబో పోలింగ్ బాక్స్‌లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు వేములవాడ ఆర్డీవో, సిరిసిల్ల ఇన్ ఛార్జ్ ఆర్డీవోలు రాజేశ్వర్, రాధాభాయి ఐదు రూట్లు, ఐదు జోన్లుగా విభజించి ఐదుగురు సెక్టార్ ల ఆద్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం జంబో పోలింగ్ బాక్స్ లు, టీచర్ల ఎన్నిక కోసం రెగ్యులర్ పోలింగ్ బాక్స్ లు వినియోగిస్తున్నారు. అధికారులు, సిబ్బందికి శిక్షణ..పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, సిబ్బందికి పోలింగ్ పై మరోసారి శిక్షణ ఇచ్చారు. ఓటు వేసే విధానం, బ్యాలెట్ బాక్స్ లు సీల్ వేయడం తదితర అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేశ్ తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలి సందీప్ కుమార్ ఝా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల. జిల్లాలో గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లు సంబంధిత పత్రాలు వెంట తీసుకొని వెళ్లి తప్పకుండా తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలి. పోలింగ్ అధికారులు సూచించిన విధంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని 41 ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# ఎపిలో శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

### నదీ,సముద్ర స్నానాలతో తరించిన భక్తజనం

### పంచారామ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

### ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి26: శివరాత్రిని పురస్కరించుకుని ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పంచాయారమ క్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నదీస్నానాలు, సముద్ర స్నానాలు చేసి శైవాలయాల్లో పూజలు నిర్వహించారు. అమరావతి, ద్రాక్షారామం, పాలకొల్లు, విజయవాడ, శ్రీశైలం, మహానంది, కాళహస్తి తదితర పుణ్యక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.విజయవాడ కృష్ణానదిలోని పున్నమిఘాట్, కృష్ణవేణి, పవిత్ర సంగమంలో భక్తులు పుణ్యస్నానాలతో మొక్కులను చెల్లించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయనాకి భక్తులు పోటెత్తారు. శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. తెల్లవారుజామునుంచే శివుడికి భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి..స్వామివారిని దర్శించుకున్నారు. జగ్గయ్యపేట మండలం ముత్యాలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచి కృష్ణానదిలో భక్తులు స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. తోట్లవల్లూరు మండలం ఐలూరు రామేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శైవలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. త్రిపురాంతకం, భైరవకొన, జమ్ములపాలెం, సోపిరాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రిని పుస్కరించుకుని పట్టిసీమ కేత్రానికి భక్తులు తరలివచ్చారు. అటు పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. మరోవైపు పట్టిసీమ పట్టిసాచలక్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. వీరభద్రేశ్వర స్వామికి వంశపారంపర్య ధర్మకర్తలు తొలిపూజ నిర్వహించారు. సామర్లకోట కుమారరామ భీమేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ద్వారకాతిరుమల శేషాచల కొండపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో శివాలయం మారుమోగుతోంది. స్వామివారికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. తిరుపతి కపిలతీర్థంలో శివరాత్రి సందర్భంగా భక్తులు పోటెత్తారు. కపిలతీర్థం జలపాతం దగ్గర భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఆపై మహిళలు పిండి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. రాజమండ్రి పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్‌లో భక్తులు పోటెత్తారు. ఏలేశ్వరంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఏలేరు నది తీరంలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని పంచారామ క్షేత్రం సోమారామంకు భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఉమ్మడి మెదక్ జిల్లాలో శివరాత్రి మహోత్సవాలు

మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. సిద్ధిపేటలోని శైవ క్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. లింగోద్భవ సమయాన స్వామి వారికి ఆలయ అర్చకులు... మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. అర్ధరాత్రి సమయాన ఆలయ తోటబావి వద్ద పంచవర్ణాలతో 42 వరుసలతో ఆలయ ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం నిర్వహణ జరుగనుంది. పెద్దపట్నం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సుమారు 300 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. అటు సంగారెడ్డి జిల్లా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఝరాసంగం కేతకి సంగమేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన ఆలయానికి తెలుగు రాష్ట్రలతో పాటు కర్ణాటక మహారాష్ట్ర భక్తులు తెల్లవారుజాము నుంచి భారీగా తరలివస్తున్నారు.తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన వందేళ్ల చరిత్ర గల ఏడుపాయల వనదుర్గామాత దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో జాతర ఘనంగా ప్రారంభమైంది. మేడారం తర్వాత అతిపెద్ద జాతరగా ఏడుపాయల జాతర ప్రసిద్ధి చెందింది. మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అక్కడి మంజీరా నదిలో పుణ్యస్నానమాచరించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. జాతరలో భాగంగా ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టువస్త్రాలు సమర్పించారు. మూడు రోజుల పాటు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జాతర విజయవంతం చేయాలని కోరారు.సంగారెడ్డి జిల్లాలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగుతున్నాయి. ఉదయం నుంచే భక్తులు శైవక్షేత్రాలకు తరలివెళ్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఆ మహాదేవున్ని తనివితీరా దర్శించుకున్నారు. జిల్లాలో ప్రముఖ ఆలయమైన కేతకీ సంగమేశ్వరా లయంలో భక్తుల రద్దీ పెరిగింది.

# విపక్ష హోదా ఇవ్వాలంటేనే వణుకు

### ఎక్కడ నిలదీస్తామో అన్న భయం

### అందుకే కారణాలు వెతుకుతున్నారు

### వైకాపా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శలు



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి26: ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుతూ అసెంబ్లీలో అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపునే ఇవ్వకుండా, ప్రశ్నించే గొంతు వినిపించకుండా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అంటే ఏదో రాజకీయపరమైన హోదాగా కూటమి పార్టీలు విషప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అనేది ఒక బాధ్యత, దీనివల్ల అసెంబ్లీలో ఎక్కువ సమయం ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ఉండే అవకాశం వైఎస్సార్‌సీపీకి దక్కుతుందన్నారు. దీనిని కూడా వక్రీకరించడం దుర్మార్గమన్నారు. ఎపీ అసెంబ్లీలో నాలుగు పార్టీలు ఉంటే, దానిలో మూడు పార్టీలు ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నాయి. మిగిలిన వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాల్సి ఉంది. పార్లమెంట్ చట్టం 1977 ప్రకారం సభలో సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రధాన ప్రతిపక్షంను గుర్తించాలి. కూటమి ప్రభుత్వం దీనిని ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును వైఎస్సార్‌సీపీ కోరుతుంటే దీనిని రాజకీయం చేయడం దుర్మార్గం. దీనిపై కూటమి పార్టీలు చేస్తున్న ఈ విమర్శలను చూసి ప్రజాస్వామికవాదులే ఆశ్చర్యపోతున్నారని అన్నారు. కూటమి పాలనపై ఇప్పటికే ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎక్కడా నెరవేర్చడం లేదు. మరోవైపు గ్రూప్-2 నిరుద్యోగులు, మిర్చి రైతులు, విద్యుత్ చార్జీల భారాన్ని మోయలేని ప్రజలు బాహాటంగానే ప్రభుత్వం మీద తమ నిరసనను తెలియచేస్తున్నారు. వీటన్నింటినీ ప్రజల పక్షాన ఎక్కడ వైఎస్సార్‌సీపీ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎండగడుతుందోననే భయంతోనే కూటమి ప్రభుత్వం ఉంది. న్యాయంగా వైఎస్సార్‌సీపీకి దక్కాల్సిన ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును దూరం చేస్తూ, ప్రజా సమస్యలపై ఎక్కడ వైఎస్సార్‌సీపీ తమను ప్రశ్నిస్తుందోనని కంగారుపడుతోంది. ప్రతిపక్షంగా అడిగే ప్రశ్నలకు అసెంబ్లీలో సమాధానం చెప్పుకోలేని నిస్సహాయ స్థితిలో కూటమి ప్రభుత్వం ఉంది. తమ పాలనా వైఫల్యాలను ప్రజాగొంతుకగా వైఎస్సార్‌సీపీ సభలో వినిపిస్తే తట్టుకోలేమనే ఉద్దేశంతోనే ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును నిరాకరిస్తున్నారన్నారు. శాసనమండలిలో ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షంగా వైఎస్సార్‌సీపీ అనేక ప్రజా సమస్యలపై మాట్లాడుతోంది. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు ఉండటం వల్ల వైఎస్సార్‌సీపీ సభ్యులకు ఎక్కువ సమయం లభిస్తోంది. తాజాగా వైస్ చాన్సలర్ల బలవంతపు రాజీనామాలపై ప్రభుత్వాన్ని నిలదీయడంతో సమాధానం చెప్పలేక కూటమి ప్రభుత్వం కంగారు పడింది. గవర్నర్ ప్రసంగంలో మాట్లాడించిన మాటలు, చెప్పించిన అబద్దాలపై నిలదీయడంతో అధికారపక్షం నీళ్ళు నమిలింది. తమ తప్పులను ఒప్పుకోవాల్సిన పరిస్థితిలో పడింది. ప్రజాస్వామ్యంలో అధికారపక్షానికి ఎంత బాధ్యత ఉంటుందో, ప్రధాన ప్రతిపక్షంకు అంతకంటే ఎక్కువ బాధ్యత ఉంటుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తెలుగుదేశానికి ప్రతిపక్షంగా చట్టసభల్లో మాట్లాడేందుకు ఎంతో సమయం లభించింది. సభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా చర్చలు జరిగితే వాటిని అర్థమవంతమైనవని అంటారా? ప్రధాన ప్రతిపక్షంగా ప్రశ్నించే వాటికి ధీటుగా సమాధానం చెప్పగలిగితేనే కూటమి ప్రభుత్వ పాలనా సామర్థ్యం ప్రజలకు తెలుస్తుందన్నారు.. ఇటువంటి సంప్రదాయాలకు తిలోదకాలు ఇస్తూ, అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపే లేకుండా, ప్రశ్నించేవారే లేకుండా ఏకపక్షంగా పాలనను సాగించాలని అనుకోవడం నిరంకుశత్వం అవుతుంది. సంఖ్యాబలం రీత్యా మాకే ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు వస్తుందంటే, జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాలన్నారు.

## తెలుగుప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి26: తెలుగు ప్రజలందరికీ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా సిద్దిపేట శ్రీ ఉమా పార్థివ కోటిలింగాల దేవాలయంలో స్వామి వారిని బుధవారం ఉదయం హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. స్వామి వారి దయతో కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతంలో కాళేశ్వరం జలాలు పరవళ్లు తొక్కుతున్నాయని అన్నారు. ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి అని కేటీఆర్ అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 26: జగిత్యాల పట్టణంలోని మినీ వివేకానంద స్టేడియం లోని ఎమ్మెల్సీ ఎన్నికలు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. బుధవారం రోజున వివేకానంద మినీ స్టేడియం ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను క్షేత్రస్థాయి లో రూట్ బస్సు లను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 71, పోలింగ్ కేంద్రాల్లో 53, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాల్లో 20, ఉపాధ్యాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మొత్తం పట్టభద్రుల ఓటర్స్ 35000 వేల 280 మంది పట్టభద్రులు ,17 వందల 69, మంది టీచర్స్ ఓటర్ ఉన్నారు అని తెలిపారు. రేపు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, 12 సెక్టర్లలో ప్రతి రూట్ బ్యాలెట్ బాక్సులు డిస్ట్రిబ్యూషన్ చేయడం ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని గుర్తుగా చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమలు ఉంటుందని, ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా ఎలక్షన్ అధికారులు ఆర్డీవోలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయన పక్కన లేకపోతే కష్టంగా ఉంది : రకుల్



అతి తక్కువ సమయంలో టాలీవుడ్ అగ్ర కథానాయికగా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్, స్టార్ హీరోలు అందరితోనూ ఆమె యాక్ట్ చేసింది. జాకీ భగ్నానీతో పెళ్లి తర్వాత పూర్తిగా ముంబై మకాం మార్చేసింది. గతేడాది ఫిబ్రవరి 21న జాకీతో ఆమె పెళ్లి జరిగింది. ప్రేమ వివాహంతో ఒకటైన ఈ జంట ఇటీవలే తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. అయితే షూటింగ్ సమయంలో తన భర్తను చాలా మిస్ అవుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ సమయంలో మా ఆయనను బాగా మిస్ అవుతున్నట్టు అనిపిస్తుంటుంది. అయన పక్కన లేకపోతే చాలా కష్టంగా ఉంది. ఆ సమయంలో అతనికి దూరంగా ఉన్నాను అనే ఫీల్‌ను పోగొట్టుకోవడానికి ఆయన స్వెట్ షర్ట్‌ను ధరిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. ఓ సెల్ఫీ ఫొటోను పంచుకుంది రకుల్. అందులో ఆమె 'జేబీ' అనే పేరుతో భర్త పేరును సూచించే హుడి ధరించి ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇటీవల మేరే హస్బెండ్ కే బీవీ' సినిమాతో బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకొచ్చింది రకుల్. తదుపరి ఆమె చేతిలో ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాలున్నాయి. తెలుగులో అయితే ఆమె సైన్ చేసిన సినిమా ఒకటీ లేదు.

# మన్నత్‌ను వీడబోతున్న షారుఖ్‌ఖాన్



బాలీవుడ్ బాద్‌షా, నటుడు షారుఖ్ ఖాన్ తన ఇంటి (మన్నత్)ని వీడబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్‌గా మారాయి. షారుఖ్ ఇల్లు మన్నత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముంబైలో ఉన్న మోస్ట్ టూరిస్ట్ ప్లేస్‌లలో ఇది కూడా ఒకటి. షారుఖ్‌ని చూద్దామని వచ్చి అతడు కలవకపోయిన అతడి ఇంటిముందు ఫొటో దిగి వెళతారు అభిమానులు. ఇక షారుఖ్ కూడా తన బర్త్‌డే జరుపుకున్న ప్రతిసారి ఈ ఇంటి బాల్కనీ మీదకి వచ్చి అభిమానులకు ధన్యవాదాలు చెబుతాడు. అయితే తాజా సమాచారం ప్రకారం షారుఖ్ మన్నత్‌ని వీడబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ భవనం లోపల రెనోవేషన్ పనులు జరుగబోతున్నట్లు సమాచారం. అందుకే షారుక్ మన్నత్‌ని వదిలి అద్దె అపార్ట్‌మెంట్‌లోకి వెళుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ముంబయిలోని పాలి హిల్ ప్రదేశంలో ఉన్న 'పూజా కాసా' అనే భవనంలో రెండు డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌లను షారుఖ్ అద్దెకి తీసుకున్నారని వార్తలు బయటకు వచ్చాయి. ఇక ఈ రెండు ఆపార్ట్‌మెంట్‌లకు కలిపి ఏడాదికి దాదాపు రూ. 2.9 కోట్లు షారుఖ్ అద్దె చెల్లించనున్నట్లు సమాచారం. మరోవైపు షారుఖ్ కంపెనీ రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పటికే నెలకు రూ. 24 లక్షలు అద్దె చెల్లించినట్లు రిపోర్ట్స్ బయటకు వచ్చాయి.

# యాక్టింగే తన ఫస్ట్ లవ్ : సమంత



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. అయితే, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఇంతలోనే తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించడం.. తన మాజీ భర్త రెండో పెళ్లి చేసుకోవడం సామ్‌ను తీవ్రంగా బాధించాయి. వీటన్నింటి నుంచి తేరుకుని ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారింది. వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌లో మెరిసిన సమంత.. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్న వెబ్ సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్' షూట్‌లో జాయిన్ అయింది. ఈ నేపథ్యంలో కొంతకాలం విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి రావడం పట్ల సమంత స్పందించారు. ఇకపై విరామం తీసుకోనని ప్రకటించారు. యాక్టింగ్ తన ఫస్ట్ లవ్ అని పేర్కొన్నారు. 'సినిమాలు నా మొదటి ప్రేమ. నేను ఇకపై నటనకు విరామం తీసుకోను. ఇప్పటికే చాలా గ్యాప్ ఇచ్చాను. తిరిగి మీ సామ్ మీ ముందుకు వరుస చిత్రాలతో వస్తుంది' అని ప్రకటించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్' పూర్తి చేసే పనిలో ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత మరో చిత్రం కూడా రెండు నెలల్లో సెట్స్ మీదకు వెళ్తుందని పేర్కొంది. కాగా, విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

# త్వరలో తెలుగులో ఛావా




బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం ఛావా. ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు నమోదు చేస్తుంది. ఇప్పటికే రూ. 370 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ. 400 కోట్ల మార్క్‌కి దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా ఒక హిందీలోనే విడుదల కావడంతో వేరే భాషలో చూద్దామనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైన విషయం తెలిసిందే. మరోవైపు ఈ సినిమాను తెలుగు వెర్షన్‌లో విడుదల చేయాలని కూడా పెద్ద ఎత్తున్న డిమాండ్ వచ్చింది. దీంతో చిత్రయూనిట్ దిగివచ్చి తెలుగులో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ గీతా ఆర్ట్స్ ఈ సినిమాను మార్చి 07న తెలుగులో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా తెలుగు వెర్షన్‌కి డబ్బింగ్ పనులు జరుగుతుండగా.. త్వరలోనే మూవీ నుంచి అధికారిక ప్రకటన వెల్లడించనున్నట్లు సమాచారం. ఈ సినిమాలో విక్కీ కౌశల్ పాత్రకి తెలుగు అగ్ర హీరోతో డబ్బింగ్ చెప్పిస్తున్నట్లు సమాచారం.

# ఉపాసన తల్లిదండ్రుల పెళ్లి వార్షికోత్సవంలో





టాలీవుడ్ స్టార్ నటుడు రామ్‌చరణ్ సతీమణి, మెగా కోడలు ఉపాసన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. ఫ్యామిలీకి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు పంచుకుంటూ ఉంటుంది. తాజాగా తన తల్లిదండ్రుల వివాహ వార్షికోత్సవ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన క్యూట్ వీడియో ఇన్‌స్టా వేదికగా ఉప్సీ షేర్ చేసింది. ఉపాసన తల్లిదండ్రులు శోభన, అనిల్ కామినేని వివాహ వార్షికోత్సవ వేడుకలను కుటుంబ సభ్యులు గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. దుబాయ్ బీచ్‌లో కుటుంబం అంతా కలిసి సందడి చేశారు. ఈ వేడుకల్లో ఉపాసన, రామ్ చరణ్‌తోపాటు వారి ముద్దుల కుమార్తె క్లీంకార ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇందుకు సంబంధించిన క్యూట్ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఉప్సీ తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక క్లీంకార పుట్టి ఈ జూన్ 20వ తేదీకి రెండేళ్లు పూర్తి కానున్న విషయం తెలిసిందే.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.